ప్రజాశక్తి

సోమవారం 18 మార్చి 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

నేడు ఎయిర్ క్రాఫ్ట్

ల్యాండింగ్ ట్రయల్ రన్

ప్రజాశక్తి -బాపట్ల జిల్లా

అత్యవసర పరిస్థితుల్లో విమానాలు కిందకు దిగేందుకు బాపట్ల జిల్లా కోరిశపాడు మండలం పిచికల గుడిపాడు వద్ద 16 నెంబర్ జాతీయ రహదారిపై 4.1 కిలోమీటర్ల పొడవునా ఎమర్జెన్సీ ల్యాండింగ్ నిర్మించారు. ఇక్కడ ఎయిర్ క్రాఫ్ట్ ల్యాండింగ్ ట్రయల్ రన్‌ను భారత వైమానిక దళం అధికారులు సోమవారం నిర్వహించనున్నారు. అందులో భాగంగా ఏర్పాట్లను ఎస్పి వకుల్ జిందాల్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఎయిర్ క్రాఫ్ట్ ల్యాండింగ్ ట్రయల్ రన్ సందర్భంగా 528 మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 7.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలను దారి మళ్లిస్తున్నట్లు తెలిపారు. గుంటూరు వైపు నుంచి ఒంగోలు, నెల్లూరు, చెన్నై వైపు వెళ్లే వాహనాలను రేణంగివరం జంక్షన్ నుంచి అద్దంకి పట్టణంలోని నామ్ హైవే మీదుగా మేదరమెట్ల వద్ద 16 నెంబర్ జాతీయ రహదారిలో కలిసేలా దారి మళ్లిస్తున్నట్లు తెలిపారు. ఒంగోలు వైపు నుంచి చిలకలూరిపేట, గుంటూరు, విశాఖపట్నం వైపు వెళ్లే వాహనాలను మేదరమెట్ల నుంచి నామ్ హైవే మీదుగా అద్దంకి పట్టణం నుంచి రేణంగివరం జంక్షన్ వద్ద 16 నెంబర్ జాతీయ రహదారిలో కలిసేలా దారి మళ్లించినట్లు తెలిపారు. ఒంగోలు వైపు నుంచి గుంటూరు, విశాఖపట్నం వైపు వెళ్లే భారీ వాహనాలను 16 నెంబర్ జాతీయ రహదారిపై మేదరమెట్ల వద్ద వున్న హోల్డింగ్ పాయింట్ లో నిలుపుదల చేయనున్నట్లు తెలిపారు. గుంటూరు వైపు నుంచి ఒంగోలు, చెన్నై వైపు వెళ్లే భారీ వాహనాలను 16 నెంబర్ జాతీయ రహదారిపై మార్టూరు (రాజుపాలెం) వద్ద వున్న హోల్డింగ్ పాయింట్‌లో నిలుపుదల చేయనున్నట్లు తెలిపారు. వాహనదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఎస్పి సూచించారు.

ఏర్పాట్లకు పరిశీలిస్తున్న ఎస్పి వకుల్ జిందాల్

అభ్యర్థుల గెలుపు వ్యూహాలు

- షెడ్యూల్ వెలువడటంతో
  మొదలైన భేటీలు,ఆత్మీయ సమ్మేళనాలు
- కొత్త నియోజకవర్గాల్లో వైసిపి
  అభ్యర్థుల పరిచయ పర్వాలు ముమ్మరం
- చేరికలపై దృష్టిసారించి
  బలాన్నిపెంచుకునే వ్యూహంలో దేశం నేతలు



ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. జిల్లా అంతటా ప్రచార సామగ్రిని, పోస్టర్లను తొలగించారు. అధికారిక పర్యటనలు ఆగిపోయాయి. ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు స్వస్తి చెప్పారు. అన్ని పార్టీలకు కోడ్ అమలులోకి వచ్చింది. దీంతో ఎన్నికల పర్వం మొదలైంది. ఆఖరు దశలో ఎన్నికలు జరుగుతున్నందున సమయం చాలా ఉంది. అప్పటి వరకూ ఎన్నికల శిబిరాలను నడపడం కష్టంగా భావిస్తున్న అభ్యర్థులు ఆచితూచిఅడుగులు వేస్తున్నారు. ఖర్చులు తడిచి మోపెడవుతాయనే భయం కూడా వారిని వెంటాడుతోంది. నిన్నటి వరకూ పాలకపక్షం పంపిణీలు, కానుకలను విరివిగా అందజేసింది.అవన్నీ బహిరంగంగానే సాగాయి. ఇపుడు అన్నీ గుట్టుగా సాగాల్సిన పరిస్థితి వచ్చింది. రెండు పార్టీలు దాదాపుగా రెండు పార్టీలు ఖరారు చేశాయి.వైసిపి అన్ని స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది .తెలుగుదేశం నుంచి దర్శి మినహా అన్ని స్థానాలకు ప్రకటించారు.దీంతో నియోజకవర్గాల్లో హోరాహోరీ పోరుకు రంగం సిద్ధమైంది. షెడ్యూల్ ప్రకటించక ముందే పార్టీలు ఎన్నికల కార్యక్రమాలు మొదలు పెట్టాయి. ఇపుడు పంథా మార్చి నడపాల్సి ఉంది. ఇక నియోజక వర్గాల్లో అభ్యర్థుల వ్యూహాత్మక భేటీలు, ఆత్మీయ సమ్మేళనాలు, సామాజిక తరగతులు వారీగా భేటీలు నిర్వహిస్తున్నారు. ఓట్ల కోసం నానాపాట్లు అన్నట్లుగా శిబిరాలు నడుస్తున్నాయి. ప్రధానంగా వైసిపి నుంచి ఒంగోలులో తప్ప మిగతా అన్ని నియోజక వర్గాల్లో కొత్త అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.మంత్రులు ఇద్దరూ పాత స్థానాలు వదిలి కొత్తనియోజకవర్గాల్లో పోటీలో ఉన్నారు. ఇపుడు వారంతా నియోజకవర్గాల్లో అన్ని గ్రామాలు కూడా తిరగలేని పరిస్థితి. మండలస్థాయి నేతలను పరిచయం చేసుకుని వారిని ప్రసన్నం చేసుకోవడం పెద్ద ఎజండాగా మారింది. గతంలో వర్గాలుగా ఉన్న నేతలను పిలిచి మాట్లాడు తున్నారు.వారిని కలిపి ఒకటి చేయడం కూడా పెద్ద సవాలుగా మారింది.ప్రాధాన్యతలు, పదవులు విషయంలోవారి ఎజండాలు కూడా చాంతాడులా కనిపిస్తున్నాయి. దీంతో అభ్యర్థులు తలలు పట్టుకుంటున్నారు.కొత్త నియోజకవర్గాల్లో పోటీ చేయడం వారికి కూడా పెద్ద ▶ 2లో

గిరిజనుల గోడు పట్టదా..!

- మాటల్లోనే మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్
- అంబులెన్స్ లేక డోలీలే దిక్కు
- మైదాన ప్రాంతాలకు తప్పని వలస

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

గిరిజనుల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నట్లు ప్రభుత్వం గొప్పలు చెబుతోంది. ఆచరణలో మాత్రం వారిని దూరంగా పెడుతోంది. కనీస సౌకర్యాలు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కిలోమీటరు నడిస్తే గాని వైద్య చికిత్స అందని దుస్థితి నెలకొంది. అత్యవసర సమయాల్లో రోగులను ఆసుపత్రులకు తరలించాలంటే మంచాలు, డోలీలే ఇప్పటికీ దిక్కవుతున్నాయి. నిత్యం నరకయాతన అనుభవించలేక గిరిజనులు గూడేలను ఖాళీ చేస్తున్నారు.

యర్రగొండపాలెం, పెద్దదోర్నాల, పెద్దారవీడు, పుల్లలచెరువు మండలాల్లో గిరిజనులు అధికంగా ఉన్నారు. వారి నివాస కేంద్రాలన్ని నల్లమల అటవీ ప్రాంతానికి దగ్గరగా మండల కేంద్రాలకు దూరంగా ఉన్నాయి. యర్రగొండపాలెం మండల పరిధిలోని పాలుట్లలో 400, చెన్నుపల్లిలో 100, బిల్లగొందిపెంటలో 20, పునరావాస కాలనీలో 40, హనుమంతునిగూడెంలో 20, గాంధీనగర్‌లో 40, శాంతినగర్‌లో 30 కుటుంబాల వారు ఉన్నారు. పుల్లలచెరువు మండలంలోని గారపెంటలో 200, చెన్నాపాలెం 250, మురికిమండ్ల తండాలో 1,900, నరణాముల తండాలో 1,000 కుటుంబాల వారు ఉన్నారు. వారంతా పుల్లలచెరువుకు 15-30 కిలో మీటర్ల దూరంలో న్నారు. పెద్దదోర్నాల మండలంలోని చిన్నారుట్ల గూడెంలో 40, పెద్ద మంతనాలలో 60, తుమ్మలబైలులో 80, మర్రిపాలెంలో 100, అయ్యన్న కుంటలో 35 కుటుంబాల వారు ఉన్నారు. వారంతా మండల కేంద్రమైన దోర్నాల 20-35 కిలో మీటర్ల దూరంలో ఉన్నారు. ఎవరైనా అనార్యోగానికి గురైతే పది కిలో మీటర్ల దూరంలోని తుమ్మలబైలు, ఆరు కిలోమీటర్ల అవతల ఉన్న చింతల వెళ్లాల్సిందే. అక్కడ కూడా 24 గంటల పాటూ వైద్యులు అందుబాటులో ఉండరు. యర్రగొండపాలెం మండలంలోని పాలుట్ల అతిపెద్ద గిరిజన గ్రామం. ఇక్కడ సుమారు 2,500 మంది జనాభా ఉంది. టైగర్ రిజర్వ్‌లోని లోతట్టు అటవీ ప్రాంతంలో ఉండటంతో కనీస సౌకర్యాలకు నోచడం లేదు. రోడ్డు వేసేందుకు అటవీ శాఖ అనుమతులు ఇవ్వడంలేదు. దీంతో ఏ చిన్న ఆనారోగ్యం సమస్య ▶ 2లో

అనారోగ్యానికి గురైన మహిళను డోలీలో తీసుకెళ్తున్న బంధువులు

దర్శి అభ్యర్థి ఎంపికపై టిడిపి తర్జనభర్జన

- ఎటూ తేల్చుకోలేకపోతున్న అధిష్టానం
- మాజీమంత్రి శిద్దా కోసం
  ఎదురుచూస్తున్నట్లు చర్చ

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

దర్శిలో అభ్యర్థి ఎంపికపై తెలుగుదేశం పార్టీతర్జనభర్జన పడుతోంది. అక్కడ పోటికి చాలా మంది నేతలు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికీ ఎవరిని ఎంపిక చేయలేదు. ఎవరిని పెట్టాలనే దానిపై ఏకాభిప్రాయానికి వచ్చారా? లేదా? అన్నదీ స్పష్టత లేదు. ఈ విషయంలో జిల్లా నేతలు సూచించిన వారికి కూడా అవకాశం ఇవ్వలేదనే చర్చ సాగుతోంది. దర్శి నిన్నటి వరకూ జనసేనకు కేటాయించారు.అయితే పొత్తుల్లో మళ్లీ తెలుగుదేశం పార్టీ నుంచి పోటీచేసే అవకాశం వచ్చింది. దీంతో జనసేన నుంచి పోటీకి సన్నద్ధమైన గరికపాటి వెంకట్ కూడా అయోమయంలో పడ్డారు. ఇపుడు తెలుగుదేశం నుంచి ఎవరిని పెట్టాలనేదాని పైనే తర్జనభర్జన సాగుతోంది. మాజీ మంత్రి శిద్దారాఘవరావు కోసం పార్టీ అధినేత చంద్రబాబు ఎదురు చూస్తున్నారనే ▶ 2లో

చిలుకలూరిపేటలో నిర్వహించిన ప్రజాగళం సభలో పాల్గొన్న జిల్లా నేతలు దామచర్ల జనార్ధన్‌రావు , మాంగుట శ్రీనివాసుల రెడ్డి, మాగుంట రాఘవరెడ్డి, షేక్ రియాజ్

దర్శి అభ్యర్థి ఎంపికపై టిడిపి తర్జనభర్జన

(మొదటిపేజీ తరువాయి)

చర్చ సాగుతోంది. ఆయన వస్తారా?లేదా? అనేదీ నియోజకవర్గంలో చర్చగా మారింది. మరోవైపు వైసిపి అభ్యర్థిగా బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి చాలా రోజుల క్రితమే ఖరారవ్వడంతో ఆయన నియోజకవర్గంలో ఈపాటికే ఒకదఫా పర్యటించారు. అన్ని గ్రామాల్లో తిరిగారు. పరిస్థితులను తనకు అనుకూలంగా మార్చుకునే వ్యూహం లోఉన్నారు. తెలుగుదేశం నుంచి అభ్యర్థి ఎవరూ లేకపోవడంతో ఆయనకు కొంత సానుకూలతగా మారింది. ఇప్పటికీ తెలుగు దేశం దర్శి విషయంలో గందరగోళంగానే మారింది. మాజీ మంత్రి శిద్దారాఘవరావు పేరు పరిశీలనలో పెట్టారు. ఆయనతో సంప్రదింపుల్లో ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. ఆయన కోడలు అభ్యర్థిగా ఉంటారనే చర్చ కూడా సాగుతోంది. ఇవన్నీ పార్టీనేతల మధ్య సాగుతోన్న చర్చలుగా ఉన్నాయి. శిద్దారాఘవరావు ఇప్పటికీ ఈ విషయంలో బయటపడలేదు. వైసిపిలోనే ప్రస్తుతం ఉన్నారు. పార్టీని వీడతారా?లేదా?అనేదీ స్పష్టత లేదు. ఆయన మౌనంగానే ఉన్నారు. తెలుగుదేశంలోకి వస్తున్నట్లుగానీ, వైసిపిని వీడుతున్నట్లుగానీ ఎక్కడా చెప్పడం లేదు. ఒకటీ రెండ్రోజుల్లో ఏమైనా స్పష్టత వస్తుందా? లేదా? అనేదీ చూడాలి. తెలుగుదేశం వర్గాల్లో మాత్రం శిద్దాపైనే చర్చ సాగుతోంది. ఇక టిడిపిలో చేరిన సీనియర్‌నేత బాచిన చెంచుగరటయ్య కూడా తన కుమారుడు చైతన్యకు దర్శి సీటు ఆశిస్తున్నారు. మరోవైపు అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటిరవికుమార్ సోదరుడు నరసయ్య కుమార్తె కూడా టిక్కెట్ ఆశిస్తున్నారు. ఇన్‌ఛార్జిగా ఉన్న గోరంట్లరవికుమార్ కూడా అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు.నేతలు సంఖ్య మాత్రం ఎక్కువగానే ఉంది. దర్శి టిక్కెట్ వ్యవహారం ప్రస్తుతం చంద్రబాబు కోర్టులో ఉంది. దర్శి అభ్యర్థి ఎవరన్న దానిపై ఉత్కంఠ మాత్రం వీడలేదు.

గిరిజనుల గోడు పట్టదా..!

(మొదటిపేజీ తరువాయి)

వచ్చినా 40 కిమీ దూరంలోని యర్రగొండపాలెం వెళ్లాల్సిందే. పేరుకు ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం నడుస్తోంది. వైద్యశాల మాత్రం 30 కిమీ దూరంలోని గంజివారిపల్లెలో ఉంది.

మాటల్లోనే మల్టీ స్పెషాలిటీ..

ప్రకాశం, పల్నాడు, నంద్యాల జిల్లాల పరిధిలోని నల్లమల ఆటవీ ప్రాంతాల్లోని చెంచు గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైసిపి ప్రభుత్వం మల్టీస్పెషాలిటీ వైద్యశాలను మంజూరు చేసింది. దోర్నాల మండలం అయిన ముక్కులలో 2020 అక్టోబర్ 2న రూ.50 కోట్లతో వైద్యశాలకు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 2021 మేలో నిర్మాణ పనులు చేపట్టారు. 2023 నవంబర్ 27 నాటికి నిర్మాణం పూర్తి చేయాల్సి ఉండగా నేటికి అసంపూర్తిగానే ఉంది.

అంబులెన్స్ లేక డోలీలే దిక్కు..

గిరిజన ప్రాంతాల్లో అత్యవసర సేవల కోసం గతంలో ఐటిడిఎ పరిధిలో కొన్ని అంబులెన్స్‌లు నడిచేవి. ఇవి సకాలంలో ఆయా గూడేలకు వెళ్లి రోగులను పిహెచ్‌సి, ఏరియా, జిల్లా ఆసుపత్రులకు, అవసరమైతే కర్నూలు, గుంటూరు, ఒంగోలుకు చేర్చేవి. గత కొన్నేళ్లుగా ఐటిడిఎ అంబులెన్స్ సేవలు పడకేశాయి. వాహనాలు మరమ్మతులకు గురయ్యాయి. వీటిని పట్టించుకునే నాధుడు లేదు. దీంతో చెంచు గిరిజనులు అత్యవసర వైద్యం కోసం ఉన్నత వైద్యశాలలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో వైద్యం అందక కళ్లెదుటే పలువురు ప్రాణాలు విడవడం చూసిన వారు తమకూ అదే గతి పడుతుందనే భయంతో కొన్ని గిరిజన గూడేలను ఖాళీ చేసి ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారు. వ్యవసాయ కూలీలుగా, కాపలాదారులుగా ఇతర ప్రాంతాల్లో జీవనం సాగిస్తున్నారు.

గిరిజన గూడేల్లో సౌకర్యాలు కల్పించాలి

నిమ్మల ఈదన్న, విటిడిఎఅధ్యక్షుడు, పాలుట్ల

గిరిజన గూడేల్లో కనీస సౌకర్యాలు లేవు. రహదారులు సక్రమంగా లేవు. వైద్య సేవలు అందగం లేదు. పిల్లలను చదివించుకోవాలన్నా ఇబ్బందిగా మారుతోంది. ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని గొప్పలు చెప్పడం మినహా పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి గూడేల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి

కేడర్‌ను కాపాకునేందుకు నాయకుల ఇక్కట్లు

బల్లికురవ రూరల్ : మార్చి ఆఖర్లో నోటిఫికేషన్, ఏప్రిల్ రెండో వారంలోనే ఎన్నికలని షోషల్ మీడియాలో చక్కర్లు కొట్టిన వార్తలు చూసి నాయకులు అంతా ఇప్పుడు కుయ్యో మొర్రో అంటు న్నారు. నిన్నమొన్నటిదాకా టిక్కెట్ వస్తుందో రాదో తెలియని నేతలకు నేటికీ ఎక్కడ పోటీ చేస్తామన్న స్పష్టత లేదు. ఎలాగోలా బీఫారమ్ తెచ్చుకుని నెల, నెలన్నరలో చావో రేవో తేల్చుకుందాం అనుకున్న నేతలకు పోరాటం తప్పనిసరైంది. కొందరైతే నియోజక వర్గంలో తాయిలాల పంపకం కూడా చేస్తున్నారు. గిఫ్ట్ బాక్సులు పంచిపెట్టినో ళ్లు అంతా ఓటర్లు తమ గుప్పిట్లోనే ఉన్నారన్న భరోసాతో గడుపుతున్నారు.

CHANGE OF NAME

I, KONIDENA ASWINI w/o. KONIDENA KISHORE(Old Name) Resident of 102, 2nd Floor, Dharani Apartment, Mangamur Road,Ongole,Prakasam District, Andhra Pradesh,I have changed my name from KONIDENA ASWINI to KONIDANA ASWANI w/o. KONIDANA KISHORE Hence forth i will be know as KONIDANA ASWANI will be applicable for all purpose

CHANGE OF NAME

I, KONIDENA KISHORE(Old Name) Resident of 102, 2nd Floor, Dharani Apartment, Mangamur Road,Ongole Prakasam District, Andhra Pradesh I have changed my name from KONIDENA KISHORE to KONIDANA KISHORE(New Name) Hence forth i will be know as KONIDANA KISHORE will be applicable for all purpose

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
I.A.No. 379 / 2022
A.S.No. 12 / 2022

దాసరి రాఘవయ్య – పిటిషనరు / అప్పిలెంటు
Vs
దాసరి జయమ్మ,
వగైరాలు – రెస్పాండెంట్లు / రెస్పాండెంట్లు

To,
R4) **చెలికిచెర్ల వరకుమార్,** తండ్రి లేట్ **గోవిందయ్య,**
R5) **చెలికిచెర్ల అశోక్ కుమార్,** తండ్రి లేట్ **గోవిందయ్య,**
R6) **చెలికిచెర్ల లక్ష్మి కుమారి,** తండ్రి లేట్ **గోవిందయ్య,**
ప్రసారభారతి ఎలిమెంటరి స్కూలు దగ్గర, కొత్తపేట, కనిగిరి పట్టణం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నంబరు కేసులోని అసలు అప్పీలులోని రెండవ రెస్పాండెంటు అయిన చెలికిచెర్ల గోవిందయ్య చనిపోయినందున అతనికి మీరు వారసులుగా ఉన్నందున మిమ్ములను సదరు అప్పీలులో పార్టీలుగా చేర్చమని పిటిషనరు పై పిటిషను దాఖలు పరచగా కోర్టు వారు పంపించియున్న నోటీసులు మీకు జారీ కానందున పై కోర్టు వారు మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా జారీ చేయమని పై కేసును **తే01-04-2024ది**నకు వాయిదా వేసియున్నారు. కావున మీరు **తే01-04-2024 ది ఉదయం గం॥ 10.30 నిముషములకు** పై కోర్టు వారి ఎదుట హాజరుపడి మీరు తెల్పుకోవలసిన ఆక్షేపణలు తెల్పుకోవలెను. లేనియెడల సదరు వాజ్యము మీ పరోక్షమున తీర్మానించదరని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

పై కోర్టు వారి ఆదేశానుసారం
ఇట్లు
షేక్.మస్తాన్ వలి, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
పిటిషనరు తరపు న్యాయవాది, కందుకూరు.
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
I.A.No. 101 / 2021
I.P.No. 40 / 2016

కేశినేని నాగేశ్వర రావు – పిటీషనరు / పిటీషనరు
Vs
రావి శింగయ్య,
వగైరా – రెస్పాండెంట్లు/ రెస్పాండెంట్లు

To,
వల్లూరి జయరామ్, S/o **కొండయ్య,**
నాగిరెడ్డిపాలెం గ్రామం & పోస్టు,
పొన్నలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు ఋణగ్రస్తుడు ఐ.పి.ని పిటీషనరుగా 42 మంది రెస్పాండెంట్లు పైన దాఖలు చేయగా అందులో నీవు 4వ రెస్పాండెంటువు అయినందున మరియు అందులో మీ ఇంటిపేరు వల్లూరి బదులుగా వట్లూరిగా పేర్కొనబడినందున దానిని సక్రమముగా సరిచేయుటకు పై నెంబరు ఐ.ఎ. నెం.101/2021 అమెండుమెంటు పిటీషను పిటీషనరు దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు దానిపై నీకు నోటీసు జారీ నిమిత్తం **తే21-03-2024ది**న వాయిదా వేయబడినది. కావున పై తెలిపిన తేదీన పై కోర్టువారియెదుట ఐ.ఎ. నెం.101/2021 లో **ఉదయం 10.30 నిముషములకు** నీవు స్వయంగా గానీ లేదా నీ ప్లీడరు ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరై పై నెంబరు ఐ.ఎ.నెం.101 /2021 లో మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనియెడల పై కేసులో పై ఐ.ఎ.లో నీకు పరోక్షంగా తీర్మానించగలరు.

//పై కోర్టువారి ఉత్తర్వుల మేరకు//
కె.వి. లక్ష్మీనారాయణ
పిటీషనరు తరపు అడ్వకేటు, కందుకూరు.

అభ్యర్థుల గెలుపు వ్యూహాలు

(మొదటిపేజీ తరువాయి)

ఇబ్బంది గానే మారింది. పరిచయ కార్యక్రమాలకే సమయం సరిపోతుంది. అర్ధరాత్రి వరకూ వాడివేడి భేటీలు సాగుతున్నాయి. నేతల ఇళ్లు, ఎన్నికల కోసం తీసుకున్న పార్టీ ఆఫీసులు కిటకిట లాడుతున్నాయి. అందరూ తాయిలాలకోసం ఎదురుచూస్తున్నారు. వంద ఓట్లున్న నేతలు తమ సంగతేంటంటూ అభ్యర్థులను కోరు తున్నారు. ముందు పని చేయండి..అన్నీమేమే చూసుకుంటామని భరోసా ఇస్తున్నారు. కొన్నిచోట్ల ప్యాకేజీలు కూడా ఇస్తున్నారు. కొంతమందికి పక్క నియోజకవర్గాల్లో బాధ్యతలు అప్పగిస్తున్నారు. అధికారంలోకి రావడం ఎజండాగా సూచించి పంపు తున్నారు. చిరుఉద్యోగులు, మహిళలు, కాంటాక్టు ఉద్యోగులకు కానుకలు గుట్టుగా ఇస్తున్నారు. ఎన్నికల్లో అన్నివర్గాలను ప్రలోభపెట్టే కార్యక్రమాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. అన్ని రకాల అసంతృప్తులకు డబ్బును ఎరగా వేస్తున్నారు. అసంతృప్తివాదులను తమదారిలోకి తెచ్చుకునేందుకు పావులు కదుపుతున్నారు. ఇప్పటికే టిక్కెట్లకోసం ప్రయత్నాలు చేసి దక్కక అసంతృప్తిగా ఉన్న నేతలతో భేటీలు నిర్వహి స్తున్నారు. వారిని సముదా యిస్తున్నారు. అభ్యర్థులు తమ సామాజికవర్గాల నేతలతో మంతనాలు సాగిస్తున్నారు. ఆత్మీయ సమ్మేళనాలు పెడుతున్నారు. టిక్కెట్టు ఖరారు కాగానే అభ్యర్థులు సంబరాలు పేరుతో నేతలను, కార్యకర్తలను పిలిచి హంగామా చేస్తున్నారు. తెలుగుదేశం అభ్యర్థులు ఇప్పటి వరకూ చేరికలపై దృష్టి సారించారు. వైసిపిలో అసంతృప్తి వాదులను పార్టీలోకి చేర్చుకునే కార్యక్రమాలు పలుచోట్ల జోరుగా సాగు తున్నాయి. ఇందుకోసం ముందుగా సాగే చర్చలు కూడా కీలకంగా మారుతున్నాయి. వైసిపి అభ్యర్థులు ఇతర నియోజకవర్గాల నుంచి వస్తున్నందున స్థానికత అనే అంశాన్ని చర్చలోకి తీసుకువస్తున్నారు. ఎక్కడనుం చోవస్తున్నవారిని ఆదరిస్తారా? నియోజకవర్గంలో ఉన్న తమకు ప్రాధాన్యత ఇస్తారా?అని తెలుగుదేశం అభ్యర్థులు ద్వితీయశ్రేణి నేతలను, ఓటర్లను కోరుతున్నారు. స్థానికత అనేదీ కూడా చర్చలోకి వచ్చింది. వైసిపిలో దాదాపుగా 7 నియోజకవర్గాల్లో సిట్టింగులను తారుమారు చేసి పోటీలో దింపుతున్నారు.దీన్ని తెలుగుదేశం నేతలు తమకు అనుకూలంగా మార్చుకునే పనిలో పడ్డారు. ఆదివారం టిడిపి నేతలు, జనసేన నేతలు కలిసి చిలకలూరి పేట వద్ద నిర్వహించిన ప్రజాగళం సభకు జనాన్ని తరలించారు. సిద్ధం సభకు వైసిపి తరలించగా..ఇపుడు తెలుగుదేశం నేతలు చిలకలూరిపేటలో జరిగిన ప్రధాని సభకు తరలించారు. సమీకరణలు అభ్యర్థులకు కీలకంగా మారాయి. ఏ దేమైనా నియోజకవర్గాల్లో రాజకీయవేడి పెరుగుతోంది. గెలుపేలక్ష్యంగా వ్యూహాలు నడుస్తున్నాయి.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

చీమకుర్తి :స్థానిక అపెక్స్ పాఠశాల సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ డిఇఇ డివి. కృష్ణారెడ్డి ఆదివారం ప్రారంభించారు. అపెక్స్, గూడావారి వీధి, విద్యానగర్ పరిసర ప్రాంతాలలో విద్యుత్ ఓల్టేజి సమస్యను పరిష్కరిచేందుకు ఇక్కడ 100 కెవి విద్యుత్ ట్రాన్స్‌ఫారంను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఎఇ వి.శ్రీనివాసరావు, సబ్ ఇంజినీర్ గోపి, కాంట్రాక్టర్ మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, PABBISETTY SUBBARATHNA KUMARI w/o. SIVA PRAKASH(Old Name) Resident of D.No.18-1-31, Pattivari Street Ongole,Prakasam District, Andhra Pradesh I have changed my name from PABBISETTY SUBBARATHNA KUMARI to PABBISETTY SUBBARATNA KUMARI w/o. SIVA PRAKASH(New Name) Hence forth i will be know as PABBISETTY SUBBARATNA KUMARI will be applicable for all purpose

ఆర్డర్ 21 రూల్ 22 ఆఫ్ సి.పి.సి.
కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
E.P.No. 32 / 2023
O.S.No. 60 / 2015

గాలి అచ్చయ్య - డిక్రీ హోల్డరు /వాది
Vs
గంగవరపు బ్రహ్మయ్య
- జడ్జిమెంటు డెట్టారు / ప్రతివాది

To,
గంగవరపు బ్రహ్మయ్య (JDr) S/o **నరశింహం,**
వర్థినేనిపాలెం గ్రామం, జరుగుమల్లి మండలం, ప్రకాశం జిల్లా. ఎ.పి. స్టేట్.

పై నెంబరు వాజ్యంలో డిక్రీపొంది దరిమిలా సదరు డిక్రీ హోల్డరు నీపైన పై నెంబరు డిక్రీని అమలు జరుపు నిమిత్తం పై నెంబరు ఇ.పి. ని దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు సదరు ఇ.పి.ని నీపైన ఎందుకు అమలు జరుపకూడదో కోరుచూ మీకు నోటీసు జారీ నిమిత్తం కోర్టు వారు పేపరు పబ్లికేషను ద్వారా తెలుపవలసినదిగా ఉత్తర్వులు వేసినందున కావున **తే11-04-2024ది** న **ఉదయం 10.30 నిముషములకు** నీవు స్వయంగా గానీ లేదా నీ ప్లీడరు ద్వారా గానీ పై నెంబరు ఇ.పి.లో పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనిచో పై ఇ.పి.లో నీకు పరోక్షముగా తీర్మానించగలరు.

//పై కోర్టువారి ఉత్తర్వుల మేరకు//
కె.వి. లక్ష్మీనారాయణ
డిక్రీ హోల్డరు / వాది తరపు అడ్వకేటు, కందుకూరు.

గ్రామ పంచాయితీ కార్యాలయము - ఐలవరం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. **10/2024** తేది: **16/03/2024**

బాపట్ల జిల్లా, భట్టిప్రోలు మండలం, ఐలవరం గ్రామ పంచాయితీకి ఈ దిగువ షెడ్యూల్ ద్వారా వస్తువులు/మనుషులు సర్వీసు కొరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయం నందు ది. 26/3/2024వ తేది మంగళవారము సాయంత్రం 3.00 గం॥ల వరకు స్వీకరించబడి అదేరోజు సాయంత్రం 3.30 గం॥లకు అప్పటికి హాజరైన టెండరు దారుల సమక్షములో సంచాయితీ కార్యదర్శి వారిచే టెండర్లు తెరవబడును. టెండర్లు దాఖలు చేయు వారు షెడ్యూలు దాఖలు ధరావత్తు చెల్లించి రశీదులను టెండర్లకు జతచేయవలయును. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. మరియు షరతులకు లోబడి మాత్రమే టెండర్లు దాఖలు చేయవలయును.

<u>షెడ్యూలు</u>

వ.నెం.	సరఫరా వివరము	ధరావత్తు సోమ్ము	కాలపరిమితి
1.	2024-25 సం॥నకు ప్రజారోగ్య పరికరములు సరఫరా చేయుట కొరకు	రూ. 200	ఒక సంవత్సరం
2.	2024-25 సం॥నకు పి.డబ్ల్యూ.ఎస్ స్కీం విడి పరికరములు సరఫరా చేయుట కొరకు	రూ. 200	ఒక సంవత్సరం
3.	2024-25 సం॥నకు చేతిపంపు విడి పరికరములు సరఫరా చేయుట కొరకు	రూ. 200	ఒక సంవత్సరం
4.	2024-25 సం॥నకు స్టేషనరీ విడి పరికరములు సరఫరా చేయుట కొరకు	రూ. 200	ఒక సంవత్సరం
5.	2024-25 సం॥నకు టెండరు స్వీపరు పోస్టులు 6 మనుష్యుల సర్వీసు కొరకు	రూ. 100	ఒక సంవత్సరం
6.	2024-25 సం॥నకు టెండరు పి.డబ్ల్యూ.ఎస్ స్కీం మోటార్ ఆపరేటర్ పోస్టు 1 మనుష్యుల సర్వీసు కొరకు	రూ. 100	ఒక సంవత్సరం
7.	2024-25 సం॥నకు టెండరు ఎలక్ట్రీషియన్ పోస్టు 1 మనుష్యుల సర్వీసు కొరకు	రూ. 100	ఒక సంవత్సరం

నోటు:- గ్రామ పంచాయితీ నిధులు లభ్యముననుసరించి మాత్రమే చెల్లింపులు జరుపబడును.

స్థలం: ఐలవరం
తేది: **16/3/2024**

గోలి శ్రీనివాసరావు
పంచాయితీ కార్యదర్శి, ఐలవరం

పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండలంలో సోమవారం నుంచి 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఎంఈవో-2 రామారావు తెలిపారు. ఆదివారం కొండపి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో రామారావు మాట్లాడుతూ 10వ తరగతి రాస్తున్న విద్యార్థులకు కొండపిలో మూడు సెంటర్ల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 158 మంది, చాణక్య జూనియర్ కళాశాలలో 220 మంది, గురుకుల పాఠశాలలో 215 మంది పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు నెప్పల శాస్త్రిని చీఫ్‌గా, పి తిరుపతి స్వామిని డిపార్టుమెంట్ అధికారిగా, చాణక్య కళాశాలలో అనురాధను చీఫ్‌గా, బి శ్రీనివాసరావును డిపార్టుమెంట్ అధికారిగా, గురుకుల పాఠశాలలో పిచ్చయ్యను చీఫ్‌గా, ఎల్‌వి ప్రసాదును డిపార్టుమెంటల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు. పదో తరగతి రాస్తున్న విద్యార్థులు పరీక్షల సెంటర్లకు

మాట్లాడుతున్న ఎంఇఒ-2 రామారావు

అరగంట ముందు రావాలని తెలిపారు. ఒక్క నిమిషం లేటుగా వచ్చినా పరీక్షల హాలులోకి రానివ్వరన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు విద్యార్థులను అరగంట ముందు తీసుకొని రావాలని తెలిపారు.

పెద్దదోర్నాల: పెద్దదోర్నాల మండలంలో సోమవారం నుంచి జరిగే 10వ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు మండల విద్యాశాఖధికారి బి మస్తాన్‌నాయక్ తెలిపారు. 10వ తరగతి పరీక్షలు ఈ నెల 18 తేదీ నుంచి 30వ తేదీ వరకు జరుగుతాయన్నారు. మండలంలో వివిధ పాఠశాలల నుంచి 688 మంది విద్యార్థులు హాజరవుతారని చెప్పారు. దోర్నాలలో 10వ తరగతి పరీక్షలు నిర్వహించడం కోసం మూడు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 284 మంది, వసంత జూనియర్ కాలేజీలో 250 మంది, రవీంద్ర ఉన్నత పాఠశాలలో 154 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరువుతున్నట్లు తెలిపారు. పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి 12.45 వరకు జరుగుతాయన్నారు. పరీక్షలు సక్రమంగా నిర్వహించడం కోసం చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్, ఇన్విజిలేటర్లను నియమించినట్లు తెలిపారు. పరీక్షలు నిర్వహించే కేంద్రాలలో సెల్ ఫోన్ తీసుకురాకూడదన్నారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని వసతులు కల్పించినట్లు చెప్పారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్షలు జరిగే సమయంలో పరీక్ష కేంద్రాల చుట్టూ ఉండే జిరాక్స్ సెంటర్స్ మూసి వేయాలని ఆయన కోరారు.

ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో చోరీ

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

మండలంలోని కోవిలంపాడు గ్రామంలో ఉన్న ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో చోరీ జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు అన్నదాన సత్రంలోని బీరువా, హుండీ, స్టోర్ రూమ్ తాళాలు పగలగొట్టారు. అయితే ఎటువంటి నష్టం వాటిల్లలేదని అన్నదాన సత్రం నిర్వాహకులు తెలిపారు. మహాశివరాత్రి వేడుకలు ముగిసిన అనంతరం అన్నదాన సత్రానికి తాళం వేసి వెళ్లామని, ఆదివారం అన్నదాన సత్రంలో అన్నదానం నిర్వహించేందుకు సత్రం లోపలికి వెళ్లగా బీరువా హుండీ తాళాలు పగుల గొట్టిఉన్నాయని, చోరీ జరిగినట్లు గుర్తించినట్లు నిర్వాహకులు తెలిపారు.

దొంగలు పగులగొట్టిన హుండీ

పట్టణ ప్రముఖులు 'బొమ్మిశెట్టి' మృతి

ప్రజాశక్తి-చీమకుర్తి

ప్రముఖ వ్యాపారవేత్త, చీమకుర్తి పట్టణ ప్రముఖులు బొమ్మిశెట్టి బాబూరావు(76) మృతి చెందారు. ఆదివారం మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో ఆయన స్వగృహంలో మృతి చెందారు. గత కొన్ని రోజులుగా ఆయన అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. బాబూరావు అంత్యక్రియలు ఆదివారం సాయంత్రం నిర్వహించారు. బాబూరావు భౌతికకాయాన్ని పలువురు సందర్శించి నివాళులు అర్పించారు. బాబూరావు కుమారులు బొమ్మిశెట్టి నరసింహారావు, బొమ్మిశెట్టి మధుసూధనరావు, బొమ్మిశెట్టి సత్యం, బొమ్మిశెట్టి రవికిరణ్, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో జెవివి జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ బి జవహర్, సుదర్శన గ్రానైట్ అధినేత నూనె వెంకటసుబ్రహ్మణ్యం, ఒంగోలు గెలాక్సీ అధినేత చలువాది బదరీ నారాయణ, వాసవీ గ్రానైట్స్ శిద్దా సుధాకర్, శిద్దా సురేష్, తెలుగుదేశం జిల్లా నాయకులు మన్నం ప్రసాదు, ఉన్నం సుబ్బారావు, మన్నం వెంకయ్య, చీమకుర్తి లయన్స్‌క్లబ్ అధ్యక్షులు నూనె హేమసుందరరావు, చలువాది పార్థసారథి, చలువాది రమేష్, కె వడ్డికాసులు, శిద్దా శేషగిరిరావు, మాజీ ఎంపిపి మేదరమెట్ల శ్రీనివాసులు, కంకరమిల్లు యజమాని హైదరాబాద్ వెంకటరావు, డాక్టర్ బి రాహుల్, డాక్టర్ బి రమాలక్ష్మి, డాక్టర్ బి జవహర్ సతీమణి బి మాధవి, ఆర్యవైశ్య సంఘం నాయకులు బొమ్మిశెట్టి దాశరథి, నూకల రామకృష్ణ, గాదంశెట్టి రామకృష్ణ, కొణిజేటి వెంకటసుబ్బారావు, వెల్లంపల్లి రంగారావు, సురేష్, సిపిఎం జిల్లా నాయకులు పమిడి వెంకటరావు, మండల కార్యదర్శి పూసపాటి వెంకటరావు, సంతాపం తెలిపారు.

వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడిన ఘటన మార్టూరు సమీపంలోని రాజుపాలెం వద్ద ఆదివారం రాత్రి జరిగింది. యద్దనపూడి 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని ఇసుక దర్శి గ్రామానికి చెందిన కుంచాల ఏడుకొండలు బొప్పూడిలో జరిగిన ప్రజాగళం సభకు హాజరై తిరిగి తన స్వగ్రామం బైక్‌పై వెళుతున్నాడు. ఈ క్రమంలో మార్టూరు సమీపంలోని రాజుపాలెం వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో ఏడుకొండలు తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది క్షతగాత్రుడిని ముందుగా మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొచ్చారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం చిలకలూరిపేట ప్రైవేటు వైద్యశాలకు తరలించారు.

బైకులు ఢీకొని ముగ్గురికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి-పొదిలి

రెండు బైకులు అదుపుతప్పి ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన ఆదివారం రాజంపల్లి వద్ద జరిగింది. పొదిలికి చెందిన ఇద్దరు యువకులు దర్శి నుంచి ద్విచక్ర వాహనంపై వస్తుండగా రాజంపల్లి గ్రామం వద్ద ఎదురుగా వస్తున్న మోటారు సైకిల్ ఢీకొట్టింది. ఈ సంఘటనలో ముగ్గురు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. తీవ్ర రక్తస్రావం కావడంతో వారిని పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వారిని ఒంగోలుకు తరలించారు.

తీవ్రంగా గాయపడిన పొదిలి యువకుడు

పరీక్ష అట్టలు పంపిణీ చేస్తున్న ఐటిడిఎ ఎఎంఒ

ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో తనిఖీ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం సమీపంలోని ప్రభుత్వ గిరిజన గురుకుల బాలుర పాఠశాల, బాలికల పాఠశాలతో పాటు మండల పరిధిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలను ఐటీడీఏ ఏఎమ్ఓ పి రామాంజనేయులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఐటీడీఏ పీవో డాక్టర్ బి రవీంద్రారెడ్డి ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థుల హాజరు రికార్డులను, మధ్యాహ్న భోజన పథకాలను తనిఖీ చేశారు. ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలను పంపిణీ చేశారు. పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పలు సూచనలు చేశారు. భయపడకుండా పరీక్ష రాయాలన్నారు. ప్రశ్నాపత్రం తీసుకొని ఆందోళన చెందవద్దన్నారు. మనసును ప్రశాంతంగా నిలుపుకోవాలని సూచించారు. ఆయన వెంట ప్రభుత్వ గిరిజన గురుకుల బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ అబ్దుస్ సలాం ఖాన్ ఉన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

విజయ్ సోషల్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యర్రగొండ పాలెంలోని ప్రభుత్వ బీసీ వసతి గృహంలో నివాసం ఉండి పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష అట్టలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఏరియా వైద్యశాల వైద్యులు డాక్టర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకోవాలన్నారు. మానసిక ఏకాగ్రత కలిగి ఉండి పరీక్షలకు హాజరు కావాలని సూచించారు. విద్యార్థులకు పరీక్ష అట్టలు పంపిణీ చేసిన విజయ్ సోషల్ సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ విజయ్‌కుమార్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పరీక్ష అట్టలు పంపిణీ చేస్తున్న దృశ్యం

బోల్తా పడిన బస్సు

ప్రైవేట్ స్కూల్ బస్సు బోల్తా

15 మందికి గాయాలు

ప్రజాశక్తి అద్దంకి

ప్రమాదవశాత్తు ప్రైవేట్ స్కూల్ బస్ బోల్తా పడిన ఘటనలో 15 మందికి స్వల్ప గాయాలయ్యాయి. దర్శి మండలం కొర్రమడుగు గ్రామానికి చెందిన సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో కలిసి తన మనుమరాలు పుట్టువెంట్రుకల కోసం కోటప్పకొండకు వెళ్తున్న సమయంలో మండలంలోని తిమ్మాయపాలెం గ్రామ సమీపంలోని ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద ఒక్కసారిగా బస్సు మార్జిన్‌లోకి దూసుకెళ్లి బోల్తాపడింది. ఈ ఘటనలో అందులో ప్రయాణిస్తున్న పిల్లలు, పెద్దలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే సంఘటనా స్థలం వద్దకు చేరుకొని బస్సు అద్దాలు పగలగొట్టి గాయాలైన వారిని ఒక్కొక్కరిగా బయటకు తీసి అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ప్రభుత్వ వైద్యశాలలోని క్షతగాత్రులను సీఐ కృష్ణయ్య తన సహచరులతో కలిసి మెరుగైన వైద్యం కోసం ప్రత్యేక అంబులెన్స్ రప్పించి ఒంగోలు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

క్రైమ్ కాలమ్

బూచేపల్లి పరామర్శ

రోడ్డు ప్రమాదంలో గాయపడిన పలువురిని దర్శి మాజీ ఎమ్మెల్యే, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డి ఆదివారం పరామర్శించారు. బాధితులకు అండగా ఉంటామని అన్నారు. వారి వెంట కొర్లమడుగు సర్పంచి సుబ్బారెడ్డితో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శిస్తున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి

మృతుడి వివరాలు లభ్యం

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

అనుమానాస్పదస్థితిలో మృతిచెంది పడిఉన్న వ్యక్తి వివరాలు తెలిసినట్లు మార్టూరు ఏఎస్ఐలు షేక్ సైదా, షేక్ మహమ్మద్ బాషా ఆదివారం తెలిపారు. ఈ నెల 15 శుక్రవారం రాత్రి నాగరాజుపల్లి సెంటర్ సమీపంలోని గుంటూరు అపార్ట్‌మెంట్ వద్ద బల్లపై ఒక వ్యక్తి మృతిచెంది ఉండటాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. మృతదేహాన్ని సిఐ ఎస్‌వి రాజశేఖరరెడ్డి పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. రెండు రోజులుగా మృతుడి వివరాల కోసం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. బొల్లాపల్లి సమీపంలోని తాటివారిపాలెం గ్రామానికి చెందిన కొడవళ్ల అంజయ్య(50)గా గుర్తించారు. అంజయ్య గత కొద్ది సంవత్సరాలుగా భార్యా పిల్లలను వదిలిపెట్టి మార్టూరులో ప్లాస్టిక్ సామానులు ఏరుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. పంచాయతీ బల్లపై నిద్రిస్తూ ఉంటాడని తెలిపారు. మద్యం అతిగా సేవించి మృతిచెంది ఉంటాడని భావిస్తున్నారు. ఆదివారం అంజయ్య మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

డాక్టర్ పివి ప్రసాద్ హఠాన్మరణం

నివాళులర్పించిన కరణం వెంకటేష్, ప్రముఖ వైద్యులు

డాక్టర్ పివి ప్రసాదు

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలో ప్రముఖ వైద్యులు, కళాంజలి సంస్థ గౌరవ అధ్యక్షులు, సరస్వతి నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ పోలవరపు వెంకటేశ్వర ప్రసాద్ శనివారం అర్ధరాత్రి అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మృతదేహాన్ని ఆదివారం స్థానిక సరస్వతి హాస్పిటల్‌కు కుటుంబ సభ్యులు తరలించారు. విషయం తెలుసుకున్న తాజా మాజీ ఎంఎల్‌ఎ కరణం బలరామకృష్ణమూర్తి, వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి కరణం వెంకటేష్ బాబు, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురు వైద్యులు, ఆయన సన్నిహితులు, ఎన్ఆర్ అండ్ పిఎం హైస్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు నివాళులు అర్పించారు. మాజీ ఎంఎల్‌ఎ అమంచికృష్ణ మోహన్ నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతు వైద్య వృత్తిలో అనేక సేవలు అందించటమే కాకుండా కళాంజలి సంగీత సంస్థ ద్వారా కళాసేవ చేశారు. అందరినీ గౌరవంగా పలకరించే గొప్ప సంస్కార సంపన్నులు డాక్టర్ పోలవరపు వెంకట ప్రసాద్ అన్నారు. కళాంజలి కార్యవర్గం, సభ్యులైన కోడూరి ఏకాంబరేశ్వరబాబు, అధ్యక్షులు తిరుమలశెట్టి సాంబశివరావు, కార్యదర్శి షేక్ దరియాసాహెబ్, డాక్టర్ పివి ప్రసాద్ మృతిపై ఐఎంఎ వైద్యులు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన మృతదేహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఐఎంఎలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ పి శ్రీకాంత్, డాక్టర్ ముద్దాన నాగేశ్వరరావు, డాక్టర్ ఉమామహేశ్వరరావు, డాక్టర్ వరికూటి అమృతపాణి, డాక్టర్ బాల శంకర్రావు, డాక్టర్ భవాని ప్రసాద్, డాక్టర్ ఐ బాబురావు, డాక్టర్ రామకృష్ణ హనుమాన్, డాక్టర్ నారాయణరెడ్డి, డాక్టర్ గోరంట్ల రాజేష్, డాక్టర్ రాజు నివాళులు అర్పించారు.

డాక్టర్ పివి ప్రసాదుకు నివాళి అర్పిస్తున్న బలరాం

కవాతు చేస్తున్న పోలీసు బలగాలు

చీరాలలో పోలీసు కవాతు

ప్రజాశక్తి - చీరాల

సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని పట్టణ సిఐ శేషగిరిరావు తెలిపారు. జాండ్రపేట సెంటర్ వద్ద మహాలక్ష్మి అమ్మవారి చెట్టు దగ్గర నుంచి పాత చీరాల గేటు మీదగా కొత్తపాలెం, స్వర్ణగేటు వరకు బాపట్ల పారా మిలటరీ సిబ్బందితో పోలీస్ కవాతు ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా సిఐ శేషగిరిరావు మాట్లాడుతూ సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సమస్యాత్మక గ్రామాల్లో ముందుగా పోలీస్ కవాత్తు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు తమ ఓటు హక్కు ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవాలని సూచించారు. ఎటువంటి సంఘటనలు తలెత్తిన తామున్నామనే భరోసా ఇస్తున్నామని అన్నారు. ఎస్పీ వకుల్ జిందాల్, డిఎస్పీ బి ప్రసాద్ ఆదేశాలు మేరకు సమస్యాత్మక గ్రామాల్లో ముందస్తు పోలీస్ కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సుబ్బారావు, రైటర్ సత్యరాజు పాల్గొన్నారు.

విమానాలు దిగేందుకు సిద్ధం చేసిన రన్‌వే

జాతీయ రహదారిపై రన్‌వే సిద్ధం

ప్రజాశక్తి - మేదరమెట్ల

కొరిసపాడు నుండి జె పంగులూరు మండలం రేణింగివరం వరకు 5.1 కిలోమీటర్ల వరకు విమానాలు అత్యవసరంగా సమయంలో దిగేందుకు రన్ వే నిర్మించినట్లు ఎయిర్ ఇండియా అధికారులు తెలిపారు. విమానాలు దిగేందుకు ఎయిర్ ఫోర్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. గతంలో జరిగిన ట్రయల్ రన్‌లో జరిగిన పొరపాట్లను దృష్టిలో ఉంచుకొని పగడ్బందీగా రక్షణ కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. రాడార్ వాహనంతో పాటు పూర్తి సాంకేతిక కలిగిన వాహనాలను దగ్గరలో ఉంచడం జరిగిందని అధికారులు తెలిపారు.

హాస్పిటల్ ను ప్రారంభిస్తున్న కరణం బలరాం

ప్రజ్ఞ హాస్పిటల్ ప్రారంభం

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలోని ఉడ్ నగర్లో నూతనంగా నిర్మించిన పివి ప్రజ్ఞ హాస్పిటల్‌ను తాజా మాజీ శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన వైద్య సేవలను ప్రజలకు అందించి ప్రజల మన్నలు పొందాలని అన్నారు. ఆధునిక వైద్యం అందించాలని సూచించారు. వైద్య సేవలు అందించడం ద్వారా మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. తక్కువ ధరలకే ఆధునిక వైద్య సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, కట్టా చంద్ర, షేక్ సుభాని, వాసిమల్ల బ్రదర్స్ తదితర నాయకులు పాల్గొన్నారు.

సిపిఎస్ రద్దును మేనిఫెస్టోలో చేర్చాలి

◆యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నక్క వెంకటేశ్వర్లు ◆ ఓట్ ఫర్ సిపిఎస్ కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి - చీరాల

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న యుటీఎఫ్ నాయకులు

టిటిడి కళ్యాణ మండపం ఎదురు కొత్తపేట రోడ్డులోని యుటిఎఫ్ కార్యాలయం వద్ద ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు మాట్లాడారు. ప్రస్తుతం అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికలకు సిద్ధమయ్యాన అన్నారు. అయితే రాజకీయ పార్టీలు ప్రజలకు ఇస్తున్న వాగ్దానాలతో పాటు ఉద్యోగ, ఉపాధ్యాయుల కూడా సిపిఎస్ రద్దు విషయంలో స్పష్టమైన హామీ ఇవ్వాలని అన్నారు. రాజకీయ సిపిఎస్ రద్దును ఆయా పార్టీల ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని కోరారు. ఎన్నికల అనంతరం ఉపాధ్యాయుల హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ విధానం అమలు కోసం రాష్ట్రంలో మూడు లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారని అన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన సిపిఎస్ రద్దు అనేది ఓ కలగానే మిగిలిపోతుందని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలోనైనా రాజకీయ పార్టీలు ఉపాధ్యాయులకు అండగా నిలవాలని కోరారు. అనంతరం ఓట్ ఫర్ సిపిఎస్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మాజు శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు వినయ్ కుమార్, జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు, బండి బిక్షాలబాబు, కె వీరాంజనేయులు, షేక్ జానిబాషా, పి సురేష్, కె రామారావు పాల్గొన్నారు.

కెమిస్ట్, డ్రగ్గిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆవిర్భావ సభలో ఎమ్మెల్యే కోన రఘుపతి

ప్రజాశక్తి - బాపట్ల

కెమిస్ట్, డ్రగ్గిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎంఎల్‌ఎ కోన రఘుపతి అన్నారు. స్థానిక ఎంఎస్ఆర్ కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆవిర్భావ సభలో ఆయన మాట్లాడారు. సభకు గుంటూరు జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు కెపి రంగారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కోన రఘుపతి మాట్లాడుతూ మారుతున్న కాలమాన పరిస్థితులు, ఆహారపు అలవాట్లతో ప్రజలు ఆరోగ్య రుగ్మతలతో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన ఔషధాలను అందించడంలో కెమిస్ట్, డ్రగ్గిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. వైద్యరంగంలో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చినట్లు చెప్పారు. సామాన్యులకు వైద్యం అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. మెడికల్ షాపుల నిర్వాహకులు మెరుగైన వైద్యం, మందులు పేదలకు అందుబాటులో తెచ్చేందుకు సహకరించాలని కోరారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ కోన రఘుపతి

అసోసియేషన్ నూతన కార్యవర్గం

బాపట్ల జిల్లాలో నూతనంగా ఏర్పాటైన కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా చీరాలకు చెందిన చెంచయ్య, కార్యదర్శిగా కెవి కుమార్, కోశాధికారి సూర్య నారాయణరావు (జంపని) ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా ఎంవి వేణు మాధవరావు, శ్రీహరిరావు, కొల్ల ప్రకాశరావు, కొత్తమాసు వెంకటేశ్వరరావు వ్యవహరించారు. కార్యక్రమంలో సీమాంధ్ర డ్రగ్ డీలర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి కె చంద్రశేఖర్, కోశాధికారి టివి సుబ్రహ్మణ్యం, మూర్తి, ఎస్‌వికర్ కుమార్, వ్యాపారులు పాల్గొన్నారు.

ఐక్యతను చాటుతున్న కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గంటా అంజిబాబు

ప్రజాశక్తి - చీరాల

అధికార వైసిపి, టిడిపి కూటమి ప్రజా సంక్షేమాన్ని పక్కన బెట్టి సీఎం కుర్చీ కోసం ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ అభివృద్ధిని వదిలేశారని, రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గంటా అంజిబాబు అన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చీరాల అసెంబ్లీ నుండి కాంగ్రెస్ ఎవరిని నిలబెట్టినప్పటికీ అందరూ కలిసి సమన్వయంతో పని చేయవలసి ఉంటుందని అన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని అన్నారు. ప్రజాస్వామ్య మునగడకే ప్రమాదం వచ్చిందని అన్నారు. మనం అందరం కష్టపడి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడానికి కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకోవలని అన్నారు. బాపట్ల పార్లమెంట్ స్థాయిలో అన్నీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను త్వరలో ప్రకటిస్తామని అన్నారు. కాంగ్రెస్ అంటేనే ఒక కుటుంబంలా అందరినీ సమన్వయం చేసుకుంటూ అభ్యర్థుల ఆలోచనలు తెలుసుకొని ముందుకు పోతుందని అన్నారు. పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి నాయకత్వాన్ని బలోపేతం చేయడానికి ప్రజలందరూ పార్టీకి కృషి చెయ్యాలని అన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్‌కు విజయావకాశాలు రావాలన్నారు. రాబోయే ఎన్నికల్లో చీరాలలో కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సయ్యద్ ఆలింబాబు, పిసిసి ప్రధాన కార్యదర్శి కొర్దుల సురేష్, బాపట్ల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి గుత్తి ధనుంజయ, జిల్లా కార్యదర్శి ఎస్‌కె రహిమతుల్లా, పిసిసి మైనార్టీ సెల్ కార్యదర్శి కెవి ప్రసాదరావు, జిల్లా ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ దేవరకొండ కోటేశ్వరరావు, జిల్లా ఎస్‌సి సెల్ సెక్రెటరీ నీలం మోజెష్, ఎన్ రామరాజు, ఎన్ఎస్ఎస్ లక్ష్మీ జ్యోతి, చంద్రశేఖరరావు, పఠాన్ రాజేష్, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి దామర్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో మాజీ మంత్రి ఆనందబాబు

వివాహ వేడుకల్లో ఆనందబాబు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని పెదలంక, ఓలేరు గ్రామాల్లో ఆదివారం జరిగిన వివాహ వేడుకల్లో మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. టిడిపి నాయకులు దేవభక్తుని వినాయక్ కుమార్ కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. ఓలేరు గ్రామానికి చెందిన కోడూరు లక్ష్మయ్య కుమారుడు రిసెప్షన్లో పాల్గొన్నారు. ఆయన వెంట ఆయా గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి - చీరాల

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభిస్తున్న వెంకటేష్

స్థానిక దండుబాట రోడ్డులోని జాలమ్మ గుడి వద్ద జై శ్రీరామ్ రెడ్ టెన్నిస్ క్రికెట్ టోర్నమెంట్‌ను వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి కరణం వెంకటేష్ ఆదివారం ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, సల్లూరి అనిల్, కోడూరి ప్రసాదరెడ్డి, అన్నం సతీష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి 5
సోమవారం 18 మార్చి 2024

ప్రభుత్వ భవనాలపై ఫ్లెక్సీలు తొలగించాలి: ఆర్‌డిఒ

ప్రజాశక్తి-పిసిపల్లి

ప్రభుత్వ భవనాలపై రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధుల ఫ్లెక్సీలను తొలగించాలని కనిగిరి ఆర్‌డిఒ జాన్ ఇర్విన్ అన్నారు. ఆదివారం ఆయన మండలంలోని ప్రభుత్వ భవనాలను పరిశీలించారు. ప్రభుత్వ భవనాల వద్ద ఎలాంటి ప్రజాప్రతినిధులకు సంబంధించిన ఫొటోలు, ఫ్లెక్సీలను తొలగించాలని ఆయన మండల స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల కోడ్ సందర్భంగా ఎలాంటి వివాదాలకు తావులేకుండా అన్ని రకాల ఫ్లెక్సీలను తొలగించాలన్నారు. ఆయన వెంట పిసిపల్లి పంచాయతీ కార్యదర్శి చాంద్‌బాషా తదితరులు ఉన్నారు. శని, ఆదివారాలలో ఫ్లెక్సీలను మండల కేంద్రంలో తొలగించారు.

గ్రామీణ వైద్యులకు అండగా ఉంటా

ఆత్మీయ సమ్మేళనంలో వైసిపి దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డి

ప్రజాశక్తి-దర్శి

గ్రామీణ వైద్యులకు తమవంతు అండగా ఉంటామని దర్శి నియోజకవర్గ వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక కళ్యాణ మండపంలో గ్రామీణ వైద్యుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టారని, గ్రామీణ వైద్యుల కోసం కూడా సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రస్తుతం అన్ని వర్గాలకు సంక్షేమం, అభివృద్ధిని అందించిందని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో తమకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో శివప్రసాద్‌రెడ్డికి పేదలైన అన్ని వర్గాల వారు అండగా ఉంటారని,

సమావేశంలో మాట్లాడుతున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి

గ్రామీణ వైద్యులు కూడా అండగా ఉండి మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

చెవిరెడ్డిని కలిసిన ఎంపీపీ

ప్రజాశక్తి-సిఎస్ పురం


చెవిరెడ్డి భాస్కరరెడ్డిని సన్మానిస్తున్న ఎంపీపీ, సర్పంచ్

వైసిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిని సిఎస్ పురం ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, కోవిలంపాడు సర్పంచ్ షేక్ ఖాదర్‌బి బుజ్జి మర్యాదపూర్వకంగా కలిశారు. తాడేపల్లిలోని సీఎంఓ కార్యాలయంలో ఆదివారం కలిసి బొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ సిఎస్ పురం మండలంలో రాజకీయ పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో అందరినీ కలుపుకొని పార్టీ గెలుపునకు కృషి చేయాలని సూచించారు.

దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి-సంతనూతలపాడు

2024-25 విద్యా సంవత్సరానికి ప్రకాశం జిల్లాలోని సంతనూతలపాడు, గణపవరం, అమ్మనబ్రోలు గురుకుల విద్యాలయాలలో 5,6,7,8 తరగతులలో మిగిలి ఉన్న ఖాళీలలో ప్రవేశానికి ఎపిఆర్‌ఎస్ సిఎటి-2024 మరియు ఒక డిగ్రీ కళాశాల (బాలురు) నాగార్జునసాగర్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రకాశం జిల్లా కన్వీనర్, సంతనూతలపాడు గురుకుల విద్యాలయ ప్రధానాచార్యులు డి నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు 31-03-2024 ఆఖరు తేదీగా ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. ఎపిఆర్‌ఎస్ సిఎటి-2024 తేది 24-04-2024 ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు మరియు ఎపిఆర్‌జెసి అండ్ డిసి సెట్-2024 తేదీ 25-04- 2024న మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5 గంటల వరకు జిల్లా కేంద్రంలో జరుగుతాయని తెలిపారు. విద్యార్థులు https://aprs.apcfss.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అర్హత వివరాలను వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

కార్యకర్తలు సర్దుకుపోవాలి: అన్నా

ప్రజాశక్తి-మార్కాపురం

సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాంబాబు

తర్లుపాడులో ఏర్పాటు చేసిన వైసిపి కార్యకర్తల సమావేశంలో మార్కాపురం ఇన్‌ఛార్జి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా రాంబాబు మాట్లాడుతూ కలిసికట్టుగా అందరూ జగన్ మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకునే బాధ్యత తీసుకోవాలని కోరారు. చిన్న చిన్న మనస్పర్థలను సర్దుకొనిపోతూ పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వెన్నా ఇందిర, ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, సర్పంచ్ పల్లెపోగు వరాలు, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగూర్‌వలి, సొసైటీ అధ్యక్షులు ఎక్కంటి రామిరెడ్డి, మండలం కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, కోఆప్షన్ అక్బర్‌వలి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు దూదేకుల పెద్దమస్తాన్, వైసిపి నాయకులు కంది ప్రమీలరెడ్డి, మీర్జపేట ఎంపీటీసీ దేవిరెడ్డి పార్వతి, రమేష్ రెడ్డి, సర్పంచ్ మీరయ్య, జెఎసి కన్వీనర్ రామాంజనేయ రెడ్డి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దుర్గా ఐవిఎఫ్ సెంటర్ సిబ్బంది

దుర్గా ఐవిఎఫ్ సెంటర్ అరుదైన ఘనత

63 శాతం సక్సెస్ రేటు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఇన్‌విట్రో ఫెర్టిలిటీ(ఐవిఎఫ్) ద్వారా సంతాన ఉత్పత్తిలో దుర్గా ఐవిఎఫ్ సెంటర్ 65 శాతం సక్సెస్ రేటు సాధించిందని, ఇది జాతీయ సగటు కంటే ఎక్కువని సెంటర్ నిర్వాహకులు డాక్టర్ జె శైలజ, డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ సుస్మిత తెలిపారు. దుర్గ ఐవిఎఫ్ సెంటర్‌లో ఐవిఎఫ్ ద్వారా సంతానం పొందిన దంపతులతో గెట్ టుగెదర్ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంతానం కలిగిన దంపతులు వారి అనుభవాలను వివరించారు. అనంతరం డాక్టర్ జె శైలజ, డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ సుస్మిత మాట్లాడుతూ దుర్గా ఐవిఎఫ్ సెంటర్లో నాణ్యత విషయంలో రాజీ పడకుండా వైద్యం చేయడంతో విజయం సాధిస్తున్నట్లు తెలిపారు. దుర్గా టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌ను ఏర్పాటు చేసి 9 ఏళ్లు అయిందన్నారు. 63 శాతం సక్సెస్ రేటు సాధించామని, ఐవిఎఫ్ ద్వారా సంతానం ఆధునిక వైద్య పరికరాలు, పద్ధతుల ద్వారా చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ఐవిఎఫ్ ద్వారా ఇప్పటి వరకూ 300 మందికి పైగా కాన్పులు చేసినట్లు వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో దుర్గా ఐవిఎఫ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

విశ్రాంత డీఈఈతో కుందురు నాగార్జునరెడ్డి

వైసీపీ నాయకుల ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-గిద్దలూరు/గిద్దలూరు రూరల్

మండలంలోని పొదిలికొండపల్లి గ్రామంలో నియోజకవర్గ వైసీపీ నాయకుడు, రిటైర్డ్ ఇరిగేషన్ డీఈఈ చేరెడ్డి వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయకుల ఆత్మీయ సమావేశం ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గిద్దలూరు వైసీపీ అభ్యర్థి, మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురు వైసీపీ ముఖ్య నేతలతో మాట్లాడారు. రాబోయే ఎన్నికలలో మరోసారి వైసీపీకి పట్టం కట్టి జగన్ మోహన్‌రెడ్డిని మరొకమారు ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని అన్నారు. అనంతరం అక్కడి నాయకులతో విందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు యర్రం వెంకట రామిరెడ్డి, వేమిరెడ్డి రామచంద్రారెడ్డి, చేరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, చేరెడ్డి భూపాల్‌రెడ్డి, ఇడమకంటి దీలిప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ఎస్‌సి విభాగం రాష్ట్ర కార్యదర్శిగా 'మంచికల'

ప్రజాశక్తి-కొనకనమిట్ల


జంకెను కలిసిన చిన్న కోటేశ్వరరావు

వైసిపి ఎస్సీ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా తనను నియమించటం పట్ల కొనకనమిట్ల మండలం గనివెనపాడు గ్రామస్తుడు, వాగుమడుగు మాజీ ఎంపీటీసీ మంచికల చిన్నకోటేశ్వరావు ఆ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలో తన సేవలను గుర్తించి, తన మీద ఎంతో నమ్మకంతో తనకు ఈ పదవి రావడానికి విశేష కృషి చేసిన ఏపీఐఐసీ చైర్మన్, పార్టీ జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, మార్కాపురం, గిద్దలూరు ఎమ్మెల్యేలు కుందురు నాగార్జునరెడ్డి, అన్నా రాంబాబు, కంభం మాజీ శాసనసభ్యులు ఉడుముల శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ మెంబర్ వెన్నహనుమారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా చిన్న కోటేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు.

పరీక్ష అట్టలు పంపిణీ చేస్తున్న సంస్థ ప్రతినిధులు

కేజీబీవీలో విద్యార్థినులకు పరీక్ష సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం: యర్రగొండపాలెంలోని కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయంలో పదో తరగతి చదువుతున్న 35 మంది విద్యార్థినులకు పరీక్షల నిమిత్తం అవసరమైన సామగ్రిని హార్ట్ లాండ్ గ్రేస్ అజ్ ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ ఆదివారం కస్తూర్బాగాంధీ బాలికల విద్య కేంద్రం ప్రిన్సిపాల్ ఎస్ తిరుమలాదేవి ఆధ్వర్యంలో పంపిణీ చేసింది. పరీక్ష అట్టలు, పెన్నులు, వాటర్ బాటిళ్లు, పెన్సిళ్లు సంస్థ చైర్మన్ ఎనిబెర మమత బెంజిమెన్ అందజేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈవో పి ఆంజనేయులు మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతంలో వెనుకబడిన విద్యార్థుల అవసరాలను గుర్తించి వారిని అన్ని రకాలుగా ఆదుకుంటున్న 'హార్ట్ లాండ్ గ్రేస్ అజ్' ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ ఎనిబెర మమత బెంజిమెన్‌ను అభినందించారు. పశ్చిమ ప్రాంతంలో సంస్థ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

వంద పడకల వైద్యశాలలో తాగునీటి కొరత

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

నిరుయోగంగా ఉన్న వాటర్ ప్లాంట్

యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వంద పడకల వైద్యశాలలో సురక్షిత మంచినీటి సదుపాయం లేక రోగులు అల్లాడుతున్నారు. బయట లీటరు రూ.5 చొప్పున కొనుగోలు చేయాల్సి వస్తోందని వాపోతున్నారు. ప్రభుత్వ వైద్యశాలలో గత రెండేళ్ల కిందట రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ సొంత నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. అది ఆరు నెలలు మాత్రమే పని చేసింది. అప్పట్లో ఆ ప్లాంట్ రోగులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంది. కాగా మరమ్మతులకు గురై ఏడాదిన్నర దాటింది. ఇప్పటి వరకు దానిని పట్టించుకునేవారు కరువయ్యారు. దీంతో రోగులు, రోగుల వెంట వచ్చే ప్రజలు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోగుల ఇబ్బందులను గుర్తించి ఆసుపత్రి అభివృద్ధి నిధులతోనైనా మినరల్ వాటర్ ప్లాంట్‌కు మరమ్మతులు చేయించి సురక్షిత మంచినీటి సదుపాయం రోగులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

వైసిపి సేవాదళ్ జిల్లా కార్యదర్శిగా 'కాసు'

కాసు వెంకటరెడ్డి

ప్రజాశక్తి-పెద్దారవీడు: ప్రకాశం జిల్లా వైసిపి సేవాదళ్ ప్రధాన కార్యదర్శిగా పెద్దారవీడుకు చెందిన కాసు వెంకట రెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా ఆయన సిఎం జగన్మోహన్‌రెడ్డికి, రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖామాత్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు, యర్రగొండపాలెం ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్‌కు, ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ దుగ్గెంపుడి వెంకటరెడ్డికి, మండల పార్టీ కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డికి, మండలంలోని వైసిపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

'ప్రకాశం' జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - అద్దంకి

పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మ ట్రస్టు తరపున ఆదివారం జరిగిన పుస్తక ఆవిష్కరణ సభకు డివిఎం సత్యనారాయణ అధ్యక్షత వహించారు. లక్కరాజు విశ్వమోహన్ సభాహ్వానం చేశారు. ప్రకాశం విగ్రహం అద్దంకిలో ఎలా నిలబడిందనే విషయాన్ని తర్వాతి తరాలు తెలుసుకోవడానికి, నేటి యువత ప్రకాశం చరిత్ర తెలుపుకొని స్ఫూర్తి పొందడం కోసం శ్రీరామచంద్ర మూర్తి ఈ పుస్తకం వ్రాశారని అన్నారు. కంఠంరాజు శివరామ కోటేశ్వరరావు ప్రార్ధనా గీతంతో సభ ప్రారంభించారు. ఎపిసిపిడిసిఎల్ ఈఈ నల్లూరి మస్తానరావు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆంధ్రుల స్వరూపం, ప్రతిభా మూర్తి ప్రకాశం పంతులని అన్నారు. మొదటి సంచికను వీరవల్లి రుద్రయ్య అందుకున్నారు. శతావధాని నారాయణం బాల సుబ్రహ్మణ్యం పుస్తకాన్ని సమీక్షించారు. ప్రకాశం జీవితంలోని అనేక ఉజ్వల ఘట్టాలను, మంత్రిగా, ముఖ్య మంత్రిగా పనిచేసిన గొప్ప పనులను పుస్తకంలో వ్రాయడం ద్వారా నేటి విద్యార్థులు ఆత్మవిశ్వాసం, ఆత్మస్థైర్యాన్ని పొందగలరని అన్నారు. దేశభక్తులుగా రాణించగలరని అన్నారు. అద్దంకి నడిబొడ్డున ప్రకాశం పాదముద్రలు పడినచోట ఈనాడు నిలువెత్తు ప్రకాశం కాంస్య విగ్రహం

శ్రీరామచంద్రమూర్తి దంపతులను సన్మానిస్తున్న ప్రతినిధులు

ప్రతిష్టించడానికి ప్రకాశం మిత్రమండలి చేసిన కృషికి దర్పణం ఈ పుస్తకమని అన్నమనేని వెంకటరావు అన్నారు. తెలుగువారి తెగువను, మేధావితనాన్ని ఉత్తరాదివారికి రుచి చూపించిన నిష్కలంక దేశభక్తుని జీవిత ఘట్టాల సమాహారం ఈ గ్రంథమని డాక్టర్ యు దేవపాలన అన్నారు. ప్రకాశంలోని బహుముఖ ప్రజాపాటవాలను వ్యాసాల ద్వారా అందించడంలో శ్రీరామచంద్ర మూర్తి సఫలుడయ్యారని వారణాసి రఘురామశర్మ కొనియాడారు. విద్యార్థులకే గాక, చదువరులందరికీ ఉపయోగపడే గ్రంథంగా తెచ్చారని గాడేపల్లి దివాకరదత్తు అభినందించారు. ప్రకాశం నేటి రాజకీయ నాయకులకు ఆదర్శప్రాయుడని అన్నారు. నీతికి, నిర్భీతికి నిలువెత్తురూపం ప్రకాశమని అన్నారు. ప్రకాశం గురించి సంపూర్ణ సమాచారన్ని అందించారని లక్కరాజు చంద్రశేఖర్, ఇలపావులూరి శేషతల్పశాయి అన్నారు. పుస్తక రచయిత పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తిని, వారి ధర్మపత్ని శైలజను సాహితీ మిత్రమండలి అధ్యక్ష, కార్యదర్శులు లక్కరాజు చంద్రశేఖర్, కెవి పోలిరెడ్డి, బ్రాహ్మణ సేవా సమితి బాధ్యులు జమ్మలమడక హనుమంతరావు, ఈదర శివప్రసాదు, సృజన సంస్థ బాధ్యులు మలాది శ్రీనివాసరావు, సంకాబాబు, ప్రకాశం మిత్రమండలి బాధ్యులు మహమ్మద్ రఫి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో చిన్ని మురళీకృష్ణ, వామరాజు వెంకటేశ్వర్లు, ఓరుగంటి ప్రసాదరావు, కొండకావూరి కుమార్, ఓరుగంటి శ్రీనివాసరావు, మిట్టా కామేశ్వరశర్మ, అద్దంకి లెవీప్రసాదు, సందిరెడ్డి శ్రీనివాసరావు, కోలలపూడి శ్రీనివాసరావు, వఠ్యం సీతారామశాస్త్రి, కుందా సుబ్బారావు, గోపినాథం హరనాథ్, కూరపాటి రామకోటేశ్వరరావు, పసుపులేటి ఆంజనేయులు, అళహరి హరిబాబు, ఎన్ రాఘవ, పిఎల్‌వి నరసింహారావు, పిసిహెచ్ కోటయ్య, ధర్ణవరపు సీతారామయ్య, జె ప్రతాప్, ధేనువకొండ సుబ్బారావు, అంగలకుర్తి ప్రసాదు, నర్రా శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

రాజశేఖర్‌కు టిడిపి కండువా కప్పుతున్న నరేంద్రవర్మ

టిడిపిలో చేరిన రాజశేఖర్

ప్రజాశక్తి - బాపట్ల

పట్టణంలో వైసిపీ నాయకునిగా, ఎంఎల్ఎ కోన రఘుపతికి అత్యంత సన్నిహితునిగా ఉన్న ముప్పిరి రాజశేఖర్ బాబు టిడిపిలో ఆదివారం చేరారు. స్థానిక టిడిపి కార్యాలయంలో టీడీపీ, జనసేన, బిజెపి ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ సమక్షంలో ఆయన టిడిపిలో చేరారు. వైసిపికి చెందిన ఆయన గతంలో ఎంఎల్ఎ కోన రఘుపతికి అత్యంత సన్నిహితునిగా ఉన్నారు. అయితే గత కొంత కాలంగా రఘుపతి అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ వచ్చారు. తాజాగా కోన రఘుపతికి వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థిగా సీటు ప్రకటించడంతో ఆయన ఓటమి ధ్యేయంగా పనిచేసేందుకే టిడిపిలో చేరానని రాజశేఖర్ బాబు తెలిపారు.

పరీక్షలకు ఉచిత ప్రయాణం

ప్రజాశక్తి - బాపట్ల

ఆర్టీసీ బస్సు

ఈనెల 18 నుండి 30 వరకు జరిగే పదో తరగతి పరీక్ష లకు హాజరుకానున్న విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షా కేంద్రా లకు చెరుకునేందుకు ఆర్టీసీ ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. పల్లె వెలుగు, అల్ట్రా డీలక్స్ బస్సుల్లో హాల్ టికెట్ చూపించి ఉచితంగా ప్రయాణం చెయ్యొచ్చని ఆర్టీసీ అధికారులు తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జిల్లా వైద్య ఆరోగ్య అధికారి విజయమ్మ

19న వైద్య ఆరోగ్య స్పందన

ప్రజాశక్తి - బాపట్ల

ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు, సిబ్బంది సమస్యలపై జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయంలో ఈనెల19న స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిఎం అండ్ హెచ్ఓ ఎస్ విజయమ్మ ఆదివారం తెలిపారు. రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జె శ్రీనివాస్ ఆదేశాల మేరకు స్పందన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సమస్యలపై అర్జీలు అందజేసేందుకు ఇది చివరి అవకాశమని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు వినియోగించుకోవాలని కోరారు.

పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - కర్లపాలెం

మండలంలో ఏడు ప్రభుత్వ పాఠశాలలు, మూడు ప్రవేటు పాఠశాలల నుండి 448 మంది 10వ తరగతి విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ఎంఈఓ ఎన్ విజయశ్రీ తెలిపారు. వీరితో పాటు ఖాజీపాలెం హైస్కూల్ నుంచి 95మంది విద్యార్థులతో కలిపి 543మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. యాజలి హైస్కూల్‌లో 181, చింతాయపాలెం హైస్కూల్-175, ఎంవి రాజుపాలెం హైస్కూల్ -201 మంది రెగ్యులర్, సప్లిమెంటరీ పరీక్షలు రాస్తారని తెలిపారు. పరీక్ష సెంటర్ల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేశామని, మూడు సెంటర్ల వద్ద ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా పరీక్షలు రాయాలని కోరారు.

వైవిని విమర్శించే స్థాయి లేదు

ప్రజాశక్తి - అద్దంకి

గత 12ఏళ్లుగా వైసిపి జెండా మోసి పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన వైవి సుబ్బారెడ్డి కుటుంబాన్ని విమర్శించే స్థాయి, అర్హత బాచిన కుటుంబానికి లేదని వైసిపి నాయకులు పేర్కొన్నారు. స్థానిక వైసిపి కార్యాల యంలో ఆదివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. కార్యకర్తలను వేధించి, పార్టీకి దూరం చేసి నియోజ వర్గంలో వైసీపీని చంపేందుకు ప్రయత్నించిన బాచిన కుటుంబానికి వైవి కుటుంబాన్ని విమర్శించే స్థాయి లేదని హెచ్చరించారు. వైసీపీ ఇన్చార్జిగా, వైసీపీ తరఫున పోటీ చేసే వ్యక్తిగా బాచిన గరటయ్యకు అవకాశం ఇచ్చింది వైవి సుబ్బారెడ్డి కాదాని ప్రశ్నించారు. గడిచిన ఐదేళ్లలో వైవి కుటుంబం గానీ, కరణం కుటుంబం గానీ జోక్యం చేసుకోకుండా పూర్తి స్వేచ్ఛను ఇస్తే అధికారాన్ని అడ్డం పెట్టుకొని దుర్వినియోగం చేసి భూముల కబ్జాలు, ఇసుక, మట్టి మైనింగ్ మాఫియా ద్వారా ఆర్థికంగా స్థిరపడలేదాని ప్రశ్నించారు. రాజకీయాల్లో హత్యలు ఉండవని, ఆత్మ హత్యలు మాత్రమే ఉంటాయని, పార్టీని వదిలి టిడిపిలో చేరటం ద్వారా రాజకీయ భవిష్యత్తును సమాధి చేసుకున్నారని ఆరోపించారు. వైవి కుటుంబం నియోజకవర్గానికి తగినంత మంచి చేయడానికి ప్రయత్నించిందని అన్నారు. ఎవరికి ఎప్పుడు హానీ చేయలేదని అన్నారు. బాచిన దోపిడీ, అణిచివేతను తట్టుకోలేక నియోజకవర్గ ప్రజలు మిమ్మల్ని దూరం చేశారని అన్నారు. సర్వేల రూపంలో మీకు వ్యతిరేకమైన తీర్పు రావడం ద్వారా సీటు కోల్పోయారే తప్ప వైవి కుటుంబ వల్ల కాదని గుర్తించాలని అన్నారు. గొట్టిపాటి రవికుమార్ వైసిపికి వెన్నుపోటు పొడిచి టిడిపిలో చేరారని విమర్శించిన మీరు నేడు టిడిపిలో చేరి చేసిందేమిటని ప్రశ్నించారు. వలస పక్షుల మాదిరి పార్టీలన్నీ మారుతూ వైవి సుబ్బారెడ్డి లాంటి వారిని విమర్శించటం తగదని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి విమర్శలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో స్వయంపు హనుమంతరావు, జగన్మోహన రెడ్డి, టీ మురహరి, జువ్వి రాము, జజ్జర ఆనందరావు, పాణెం నరసింహారెడ్డి, బీవీ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

ప్రచార రథానికి పూజలు చేస్తున్న ఎంఎల్ఎ రఘుపతి

ఎమ్మెల్యే కోన ప్రచారం

ప్రజాశక్తి - బాపట్ల

వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థిగా మూడోసారి ఎన్నికల బరిలోకి దిగనున్న సిట్టింగ్ ఎంఎల్ఎ కోన రఘుపతి ఆదివారం అల్లూరు నుండి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. అల్లూరు లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. బాపట్ల ఎంఎల్ఎ అభ్యర్థిగా వైసిపి అధినాయకత్వం కోన రఘుపతి పేరు ప్రకటించడంతో పూర్తిస్థాయి ఎన్నికల ప్రచారంలోకి దిగారు. తొలుత ఎన్నికల ప్రచార రథానికి కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేశారు. 2014, 2019లో వైసీపీ ఎంఎల్ఎ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన రఘుపతి ఈసారి కూడా గెలిచి హ్యాట్రిక్ సాధించాలనే లక్ష్యంతో ఎన్నికల ప్రచారాన్ని అల్లూరు నుండి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడోసారి వైసీపీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. వైసిపి గెలుపును ఎవరు అడ్డుకోలేరని ధీమా వ్యక్తం చేశారు. గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు అందరూ ఐక్యంగా పనిచేయాలని కోరారు. గడిచిన ఐదేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలతోపాటు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేసినట్లు చెప్పారు. జిల్లా కేంద్రంగా బాపట్లను అన్ని విధాలుగా అభివృద్ధి చేసినట్లు చెప్పారు. మౌళిక వసతులు కల్పించినట్లు చెప్పారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తనపై నమ్మకంతో మూడోసారి కల్పించిన అవకాశాన్ని ఖచ్చితంగా నిలబెట్టుకుంటానని అన్నారు.

యువకుడు మృతి

ప్రజాశక్తి - బాపట్ల

అనుమానస్పద స్థితిలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన పట్టణంలోని దరివాద కొత్తపాలెంలో ఆదివారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం దరివాద కొత్తపాలెంకు చెందిన దొడ్ల మోహన్‌రెడ్డి (18) ఇంటర్ చదువు పూర్తి చేశాడు. మృతుడికి మైనర్ బాలికతో ప్రేమ వ్యవహారం నడుస్తోంది. ఈ నేపథ్యంలో మైనర్ బాలికతో కొత్తపాలెంలోని మృతుడి నివాసంలో శనివారం రాత్రి నిద్ర పోయారు. తెల్లవారేసరికి మృతుడు మోహన్‌రెడ్డి అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మోహన్‌రెడ్డి చనిపోయిన సమయంలో ఉన్న మైనర్ బాలికను పోలీసులు విచారిస్తున్నారు.

పార్టీలు మారుతున్న నాయకులు

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని రామన్నట ఒకటో సచివాలయ కన్వీనర్ లేళ్ల భాస్కరరావు, చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం కమిటీ చైర్మన్ ఉమా రామలింగం ఈనెల 2న గ్రామంలో జరిగిన గడప గడపకు వైసిపి కార్యక్రమంలో వైసిపి ఇన్‌చార్జి కరణం వెంకటేష్ వెంట పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి వైసిపి పథకాలు వివరించారు.

కరణం వెంకటేష్‌తో గడప పగడకు కార్యక్రమంలో

ప్రజాగళం సభకు బిజెపి నేతలతో కలిసి వెలుతున్న నేతలు

ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని కోంరు. వీరిద్దరూ తాజాగా చిలకలూరిపేటలో టిడిపి, జనసేన, బిజెపి ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజాగళం సభకు బయలుదేరి వెళ్లారు. చీరాల బిజెపి నాయకులతో ఇద్దరూ వెళ్లడం గ్రామంలో విమర్శలకు దారితీసింది.

పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం

- నేటి నుంచి 30 వరకూ పదోతరగతి పరీక్షలు
- జిల్లాలో 108 కేంద్రాలు ఏర్పాటు
- రెగ్యూలర్ విద్యార్థులు 16,906మంది
- సప్లిమెంటరీ విద్యార్థులు 2,004మంది
- 972 మంది ఇన్విజిలేటర్లు
- సమస్యాత్మతక సెంటర్లల్లో సీసీ కెమెరాలతో నిఘా
- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- విద్యార్థుల సందేహాల నివృత్తికి ప్రత్యేక చర్యలు

డిఇఒ కె నారాయణరావు

ప్రజాశక్తి - బాపట్ల

పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సమయం అసన్నమైంది. నేటి నుంచి ప్రారంభం కానున్న పరీక్షలకు అధికారులు పక్కగా ఏర్పాట్లు చేసినట్లు డిఇఒ కె నారాయణరావు తెలిపారు. తొలిసారిగా పబ్లిక్ పరీక్షలు రాయనున్న విద్యార్థులకు పరీక్షల పరంగా ఎలాంటి సందేహాలు తలెత్తినా వెంటనే నివృత్తి చేసేందుకు ఇన్విజిలేటర్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈనెల 18 నుంచి 30వరకు జరగనున్న పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 18910 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. వీరిలో 16906 మంది విద్యార్థులు రెగ్యూలర్ విద్యార్థులు కాగా 2004మంది సప్లిమెంటరీ విద్యార్థులు ఉన్నారు. పరీక్షలు రాసేందుకు జిల్లాలో 108పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశారు. విద్యార్థుల హాల్ టిక్కెట్లను ఆయా పాఠశాలలకు చేర్చినట్లు తెలిపారు.

ఇన్విజిలేటర్లు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

పరీక్షల నిర్వహణలో ఇన్విజిలేటర్లు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని డిఇఒ కె నారాయణరావు అన్నారు. పరీక్షలు ప్రారంభమైనప్పటి నుంచి ముగిసే వరకు ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నాం 12.45 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే ప్రతి ఒక్క విద్యార్థి హాల్ టిక్కెట్ తప్పనిసరిగా తీసుకురావాలని అన్నారు. పరీక్షలు రాసేందుకు వచ్చే విద్యార్థులు కనీసం పావుగంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాల న్నారు. ఇన్విజిలేటర్లు, విద్యార్థులు పరీక్షా కేంద్రంలోకి సెల్ఫోన్లు, రాజకీయ నాయకుల ఫోటోలతో కూడిన ప్యాడ్లు అనుమతించబడవని అన్నారు. విద్యార్థులు పాఠశాల పేరుతో ఉన్న ఐడీకార్డులు, యూనిఫామ్ ధరించరాదని అన్నారు. పరీక్షా కేంద్రాలకు 200 మీటర్ల దూరంలో ఎలాంటి జీరాక్స్, నెట్ సెంటర్ల తెరిచి ఉంచరాదని అన్నారు. నిబంధనలకు విరుద్దంగా ఎవరైనా తెరిచిఉచ్చినట్లయితే సంబందిత షాపును సీజ్ చేస్తామని హెచ్చరించారు.

పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఆమలు

పదవ తరగతి పరీక్షలు నిర్వహించే అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఎస్పీ వకులిందాల్ తెలిపారు. జిల్లాలోని 108 పరీక్షా కేంద్రాల వద్ద ఒక్కో కేంద్రం వద్ద ఇద్దరు సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. వీళ్ళతోపాటు అన్ని సెంటర్లలో ప్రశాంతంగా పరీక్షలు జరిగేలా చూసుకోవాల్సిందిగా ఎస్ఐ స్థాయి అధికారిని నియమించామని అన్నారు. పరీక్షలు ప్రారంభమైనప్పటి నుంచి ముగిసే వరకు పరీక్షా కేంద్రానికి 100మీటర్ల దూరంలో విద్యార్థుల తల్లిదండ్రులు, బంధువులు ఎవరూ ఉండరాదని అన్నారు. ఆయా ప్రాంతాల్లో జనాలు గుమికూడినా, కేకలు వేసినా అలాంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

పరీక్షలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం

ఈనెల 18 నుంచి 30వరకు జరగనున్న పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని తెలిపారు. పరీక్షలకు సంబందించి 108 డిపార్ట్ మెంటల్ అధికారులు, 13మంది అడిషనల్ డిపార్ట్మెంటల్ అధికారులు, 972మంది ఇన్విజిలేటర్లు, 06ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, 45సిట్టింగ్ స్క్వాడ్ బృందాలతో నిఘా ఏర్పాటు చేసినట్లు డిఇఒ తెలిపారు. జిల్లాలో 8 సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి వాటిల్లో సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

గుర్రపు డెక్కతో రైతుల ఇక్కట్లు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

వరదలు వచ్చాయంటే పంట పొలాలు నీట మునుగుతుంటాయి. రైతులు తీవ్రంగా నష్టపోతుంటారు. ప్రభుత్వాలు కంటి తుడుపు చర్యలు చేపడుతుంటాయి. కానీ ముంపుకు కారణమైన మురుగు కాల్వల నిర్వహణ మాత్రం పట్టించుకోవడం లేదు. ఎన్నో ఏళ్లుగా వందలాది ఎకరాల పంటలను ముంపుకు గురిచేస్తూ రైతులను తీవ్రంగా నష్ట పరుస్తున్న కనగాల అప్లోయెంట్ మురుగు కాలవలో పేరుకుపోయిన గొర్రలు డేక్కను ఎప్పటికీ తొలగించెను? అంటూ అద్దేపల్లి బాడవ పొలాల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మురుగు కాలువ అద్దేపల్లి సమీపంలో చావలి రోడ్డు వద్ద నుండి ప్రారంభమై గూడవల్లి, గంగోలు మురుగు కాలువలో కలుస్తుంది. ఈ కాలువ పరిసర ప్రాంతంలో వందలాది ఎకరాలు పంట పొలాలు ఉన్నాయి. అధిక వర్షాల సమయంలో ఈ కాలువలో పేరుకుపోయిన గుర్రపు డెక్కతో వర్షపు నీరు బయటకు పారే అవకాశం లేక వర్షపు నీరు పంట పొలాలను ముంచెత్తుతుంది. దీంతో వందల ఎకరాల్లో సాగు చేసే వరి పంట ముంపుకు గురై రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ విషయాన్ని పదేపదే సంబంధిత అధికారులు, ప్రజాప్రతిధుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ ఎలాంటి ప్రయోజనం ఉండటం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. దీనిని ఇటీవల వర్షాకాలంలో గుర్రపు డెక్కతో పొలాలు ముంపు అనే శీర్షికతో పత్రికల్లో వచిన్న కథనాలతో స్పందించిన మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున స్వయంగా పరిశీలించారు. దానిని తొలగించేందుకు సంబంధిత అధికారులతో చర్చించారు. గుర్రపుడెక్క తొలగింపుకు శ్రీకాళ చుట్టారు. దీంతో అధికారులు ఈ గుర్రపు డెక్క తొలగింపకు గడ్డి మందును పిచికారి చేశారు. కొంతమేర గడ్డి ఎండిపోయే విధంగా చర్యలు చేపట్టారు. కానీ గుర్రపుడెక్క ఉన్న దుంప అలాగే ఉండిపోయింది. మరల పిలకలు పుట్టి ఏపూగా పెరిగింది. కాలువను నింపి వేసింది. దీనిని వర్షాలు పడకముందు, వ్యవసాయ పనులు ప్రారంభం కాకముందే వేసవి కాలంలో మురుగునీటి పారుదల శాఖ అధికారులు తగిన చొరవ చూపి గుర్రపు డెక్కను పూర్తిగా తొలగిస్తే తప్ప రైతులకు మేలు జరిగే పరిస్థితి లేదని వ్యాఖ్యానిస్తున్నారు. వేసవి సమయంలో గుర్రపు డెక్కను తొలగించి ప్రతి ఏట ముంపుకు గురవుతున్న పంట పొలాలను రక్షించాలని ఆ ప్రాంత రైతులు కోరుతున్నారు. సకాలంలో గుర్రపుడెక్క తొలగించి రైతుల పంటలను కాపాడాలని కోరుతున్నారు.

కనగాల అప్పులెంట్లో పేరుకుపోయిన గుర్రపు డెక్క

33 మందికి వైద్యపరీక్షలు

ప్రజాశక్తి - కొండపి

మండలంలోని కట్టావారిపాలెం గ్రామంలో స్థానిక స్వచ్ఛంద సంస్థ మన ఊరి ఆరోగ్య వికాసం ఆధ్వర్యంలో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించారు. 39 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఒంగోలు దేవి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ కంకణాల కృష్ణమో హన్, ఆసుసత్రి సిబ్బంది శిబిరంలో పాల్గొని ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణమోహన్ మాట్లాడుతూ ధూమ పానం, మద్యపానం వంటి వ్యసనాలు ఉన్నవారికి బిపి, షుగరు, వ్యాధుల వలన ముప్పు తప్పదని హెచ్చరించారు. అందరూ ప్రశాంత జీవితం అలవాటు చేసుకోవాలని అన్నారు. క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకుంటూ, మందులు వాడటం ముఖ్యమని అన్నారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ డాక్టర్ గుంటుపల్లి మదన్‌మోహన్ పాల్గొని సుదీర్ఘ కాలంగా గ్రామ ప్రజలకు ఉచిత వైద్య సేవలు చేస్తున్న డాక్టర్ కృష్ణమోహన్ను, మన ఊరి ఆరోగ్య వికాసం కార్యకర్తలను అభినందిం చారు. తమ వంతు సహాయం ఎప్పుడూ చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు బొక్కిసం సుబ్బారావు, రావెళ్ల చెంచయ్య, వీరమోసు మస్తాన్ రావు, మానికొండ వెంకటేశ్వర్లు, గ్రామ ప్రజలు, స్వచ్ఛంద కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ కంకణాల కృష్ణమోహన్

గ్రామాల్లో వాల్‌పోస్టర్లు తొలగింపు

ప్రజాశక్తి-కొండపి

ఎన్నికల నియమావళి అమల్లోకి రావడంతో కొండపి మండలంలోని అన్ని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది వెంటనే వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఇతర ఫ్లెక్సీలను, వాల్‌పోస్టర్లను తొలగించామని ఎంపిడిఒ నాగమణి తెలిపారు. ఆదివారం కూడా కొండపి పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు పరిశీలించి ఎక్కడైనా ఉన్నవాటిని సిబ్బందిచేత తీసివేయించారు. కొండపి పట్టణంలోని జెండా చెట్టు సెంటర్ వద్ద నుంచి ఎన్టీఆర్ కూడలి వరకు, ప్రభుత్వ ఆసుపత్రి గోడచుట్టూ, ఆర్‌టిసి డిపోలో ఉన్న వాటిని కూడా తొలగించారు.

వాల్‌పోస్టర్లను తొలగిస్తున్న ఎంపిడివో నాగమణి

వైసిపి కార్యాలయాన్ని ప్రారంభించిన దద్దాల

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి మండలం అడ్డరోడ్డులో వైసిపి నూతన కార్యాలయాన్ని ఆ పార్టీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పార్టీ కార్యాలయాన్ని నాయకులు, కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలని, అందరూ కలిసి సమిష్టిగా పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కార్యాలయం ప్రారంభిస్తున్న వైసీపీ అభ్యర్థి దద్దాల

పద్మశాలి సంఘం మహిళా కోశాధికారిగా విజయనిర్మల

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని ఐలవరం గ్రామానికి చెందిన పద్మశాలియ చేనేత కార్మికరాలు దీపాల విజయ నిర్మల సర్కారు జిల్లాల పద్మశాలియ మహిళా సంఘం కోశాధికారిగా నియమితులు అయ్యారు. ఆమె ఈపాటికే ఆంధ్రప్రదేశ్ పద్మశాలియ సంఘం కమిటీ సభ్యురాలుగా కొనసాగుతున్నారు. మహిళా సంఘం కోశాధికారిగా నియమించటం పట్ల పలువురు నాయకులు అభినందనలు తెలిపారు. బీసీ వర్గాల్లో పద్మశాలీలు వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. నేడు ఆ పరిశ్రమ క్షేమదశకు చేరుకోవడంతో దానలో పనిచేసే కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కన్నారు. చేనేత కార్మికులకు అండగా వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఏపీ పద్మశాలి సంఘం కమిటీ ద్వారా తనకు సర్కార్ జిల్లాల పద్మశాలి మహిళా సంఘం కోశాధికారిగా నియమించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఆమెను మాచర్ల నాగరాజు, జొన్నాదుల వెంకటేశ్వరరావు, దీపాల శివప్రసాద్, దీపాల అమరేశ్వరరావు అభినందించారు.

దీపాల విజయనిర్మల

తల్లీ కొడుకు అదృశ్యం

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక బాలాజీ నగర్‌కు చెందిన తల్లీ, కొడుకు అదృశ్యం అయ్యారు. ఈ సంఘటన ఆదివారం ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసుల కథనం ప్రకారం ఈనెల 10నుంచి తల్లి, కొడుకు కనిపించడం లేదని ఫిర్యాదు అందగా ఎస్ఐ జి సురేశ్ మిస్సింగ్ కేసు నమోదు చేశామన్నారు. తన్నీరు సంధ్య (30), ఆమె మూడేళ్ల కుమారుడు కుంచాల జోగి కార్తీక్ ఇంటి నుంచి వెళ్లిపోయారు. అన్నిచోట్లా వెతికినా ప్రయోజనం లేకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సచివాలయ ఉద్యోగికి డాక్టరేట్

ప్రజాశక్తి - కంభం రూరల్

మండలంలోని చిన్న కంభం సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న గోన అనిల్ కుమార్‌కు కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్‌లో డాక్టరేట్ (పిహెచ్‌డి) పట్టాను ఆంధ్ర విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పివిజిడి ప్రసాదరెడ్డి చేతుల మీదుగా ప్రదానం చేశారు. ప్రొఫెసర్ కె వెంకటరావు, ప్రొఫెసర్ ఎన్‌విఇఎస్ మూర్తి మార్గదర్శకత్వంలో గోన అనిల్ కుమార్ ఆంధ్ర యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో పరిశోధన చేసినందుకు ఈ డాక్టరేట్ లభించింది. సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు, బంధుమిత్రులు అభినందించారు.

పట్టా అందుకుంటున్న గోన అనిల్

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - కొండపి

మండలంలోని కొందరు వైసిపి నాయకులు టిడిపిలో చేరారు. ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఆయన తనయుడు రాఘవరెడ్డి టిడిపి తీర్థం పుచ్చుకున్న తరువాత వారి సమక్షంలో వైసిపి ఎంపిపి చినవెంకన్నపాలెం గ్రామం కొండసింగు స్వప్నకుమారి, కొండపి మండలానికి చెందిన కోయవారిపాలెం గ్రామ వైసిపి నాయకులు బొల్లినేని కృష్ణ, గుర్రపడియ గ్రామానికి చెందిన మారెడ్డి సుబ్బారెడ్డి, కొండపి గ్రామానికి చెందిన దిశ మెంబర్ దుగ్గిరాల వెంకటేశ్వర్లు, చినవెంకన్నపాలెం వైసిపి నాయకులు పోటు శ్రీనుతోపాటు కొందరు నాయకులు మాగుంట ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని అన్నారు.

107 మందికి వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండల పరిధిలోని ఈదుమూడి గ్రామంలో మనం-మనఊరు-మన-ఈదుమూడి సేవా సంస్థ వ్యవస్థాపకుడు కావూరి వాసు ఆధ్వర్యంలో ఒంగోలు శ్రీరామ్ మల్టీ స్పెషాలిటీ వైద్యశాల వారి సహకారంతో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 107మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శార్యు,డాక్టర్ లాల్, హాస్పిటల్ మేనేజరు దాసరి సుధాకర్, సేవా సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేడు స్పందన రద్దు

ప్రజాశక్తి -బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా కొరిశపాడు మండలం పిచికల గుడిపాడు వద్ద 16వ నెంబర్ జాతీయ రహదారి పై ఎయిర్ క్రాఫ్ట్ ల్యాండింగ్ ట్రయల్ రన్ సందర్భంగా సోమవారం నిర్వహించాల్సి పోలీసు స్పందన కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు ఎస్‌పి వకుల్ జిందాల్ ఓ ప్రకటనలో తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి పోలీస్ కార్యాలయానికి వచ్చి స్పందన కార్యక్రమంలో అర్జీలు ఇవ్వదలచిన వారు ఈ విషయం గమనించాలని ఆయన సూచించారు.

ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా ఓ ప్రకటనలో తెలియజేశారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి స్పందనలో అర్జీలు ఇచ్చేందుకు రావద్దని కలెక్టర్ సూచించారు.

శింగరాయకొండలో పరీక్షలకు సిద్ధం చేసిన పరీక్షా కేంద్రం

నేటి నుంచి 'పది' పరీక్షలు

ప్రజాశక్తి -శింగరాయకొండ

నేటి నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలో నాలుగు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొత్తం 791 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. అంబేద్కర్ గురుకుల పాఠశాలలోని పరీక్షా కేంద్రంలో 238 మంది, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 200 మంది, జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో 230 మంది, భాష్యం హైస్కూల్లో 169 మంది పరీక్షలు రాయనున్నారు. పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లను ఎంఇఓలు శివన్నారాయణ, ఆవుల శ్రీనివాసరావు పరిశీలించారు. పరీక్షా కేంద్రాలకు ఇన్విజిలేటర్లను జంబ్లింగ్ పద్ధతిలో నియమించారు. పరీక్షా కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్ఐ టి. శ్రీరామ్ తెలిపారు.

నాగులుప్పలపాడు : పదో తరగతి పరీక్షలకు మండలంలో మొత్తం ఐదు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. 703 విద్యార్థులు హాజరు కానున్నారు. ఉప్పుగుండూరు జిల్లాపరిషత్ హైస్కూల్, ఆక్స్ ఫర్డ్ హైస్కూల్ , నిడమానూరు జిల్లాపరిషత్ హైస్కూల్ , అమ్మనబ్రోలు గురుకుల పాఠశాల, జిల్లాపరిషత్ హైస్కూల్‌లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎంఇఓలు టి.రవి కుమార్ ,ఇవి.రమణయ్య తెలిపారు.

పరీక్ష సామగ్రి అందజేస్తున్న గిరిబాబు

పరీక్ష సామగ్రి అందజేత

ప్రజాశక్తి-చీమకుర్తి

మండల పరిధిలోని బండ్లమూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు గోల్డెన్ గ్రానైట్ కంపెనీ జనరల్ మేనేజర్ ఆదూరి గిరిబాబు పరీక్ష సామగ్రి ఆదివారం టిడిడి బోర్డు డైరక్టర్ శిద్దా సుధీర్ కుమార్, శృతి దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పరీక్షల సామగ్రి అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాంతారావు దాత గిరాబాబును అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రానైట్ వ్యాపారి నల్లూరి సత్య నారాయణ, ఉపాధ్యాయులు బ్రహ్మయ్య, విశ్వభారతి, వద్ది శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పోలీసు కవాతు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించు కొనేలా అవగాహన కల్పిస్తూ గ్రామాల్లో పోలీసులు ఆదివారం కవాతు నిర్వహించారు. స్థానిక ఎస్ఐ బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో తిమ్మసముద్రం ,ఈదుమూడి, ఉప్పుగుండూరు, నాగులుప్పలపాడు తదితర గ్రామాల్లో పోలీసులు కవాతు నిర్వహించారు.

ప్రశాంతంగా గ్రూప్-1 పరీక్షలు

పరీక్షా కేంద్రాల్లో పరిశీలించిన జేసీ గోపాలకృష్ణ

ప్రజాశక్తి- ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో గ్రూప్-1 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఒంగోలు మండలంలో 6, టంగుటూరు మండలంలో 2, చీమకుర్తిలో 1 పరీక్షా కేంద్రం కలిపి మొత్తం 9 కేంద్రాలలో పరీక్షలు నిర్వహించారు. ఒంగోలు క్విస్ ఇంజినీరింగ్ కళాశాల, నాగార్జున డిగ్రీ కళాశాల, చీమకుర్తిలోని బివిఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల్లోని పరీక్షా కేంద్రాలను సంయుక్త కలెక్టర్, పరీక్షల కోఆర్డినేటర్ ఆర్.గోపాలకృష్ణ పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు జేసీ సూచించారు. గ్రూప్-1 పరీక్షలకు ఉదయం సెషన్‌లో 6,116 మంది అభ్యర్థులకు గాను 3,415 మంది హాజరయ్యారు. 2,701 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు.

క్విస్ కాలేజీలో అభ్యర్థుల ఆందోళన

గ్రూప-1 పరీక్షల సందర్భంగా క్విస్ ఇంజినీరింగ్ కళాశాల వద్ద అభ్యర్థులు ఆందోళన చేపట్టారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు లంచ్ బాక్సులు, పరీక్షల పుస్తకాలు తెచ్చుకోగా కళాశాల సిబ్బంది వాటిని లోపలికి అనుమతించలేదు. ఏదో ఒక చోట లంచ్ బాక్సులు పెట్టుకుంటామని అభ్యర్థులు చెప్పినా వినలేదు. దీంతో కళాశాల సిబ్బంది, అభ్యర్థుల మధ్య వాగ్వివాదం నెలకొంది. సుదూర ప్రాంతాల నుంచి పరీక్షలకు హాజరైతే తాము తినటానికి తెచ్చుకున్న ఆహార పదార్థాలను లోపలికి అనుమతించకపోవటం దారుణమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొద్ది సేపు అనంతరం లంచ్ బాక్సులు ఒక గదిలో పెట్టుకోవటానికి అధికారులు అనుమతించటంతో వాగ్వివాదం సద్దు మణిగింది. అదే కళాశాలలో మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడుతున్న ఓ అభ్యర్థిపై అధికారులు కేసు నమోదు చేశారు.

పరీక్ష కేంద్రంలో పరిశీలిస్తున్న జేసీ

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-చీమకుర్తి

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1985-86 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో పోలీసుస్టేషన్ సెంటర్‌లో ఆదివారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవి దృష్ట్యా ప్రజల దాహార్తి తీర్చడానికి మినరల్ కూలింగ్ వాటర్ చలివేంద్రం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మద్దిపాడు ఎఎంసి మాజీ ఛైర్మన్ మారం వెంకారెడ్డి, గొల్లపూడి వెంకటరావు, నల్లూరి శ్రీనివాసరావు, గోపురపు శ్రీను, గోనుగుంట చంద్రశేఖర్, ముప్పూరి రంగారావు, సూది శ్రీకాంత్,షేక్ తాజుద్దీన్, సుభాని, బొక్కా రత్నం, మారం శ్రీనివాసులరెడ్డి, ముక్కెర ఏడుకొండలు, టి. రామ్మోన్, తాటికొండ వెంకటసుబ్బమ్మ, కోటేశ్వరి, రవి, అంకయ్య పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న పూర్వ విద్యార్థులు

పారదర్శకంగా 'పది' పరీక్షల నిర్వహణ

- హాజరు కానున్న 25,928 విద్యార్థులు
- 170 పరీక్షా కేంద్రాలు
- 18 నుంచి 30 వరకూ పరీక్షలు
- డిఇఒ డి.సుభద్ర వెల్లడి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో పదో తరగతి పరీక్షలు పాదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యా శాఖాధికారి డి.సుభద్ర తెలిపారు. జిల్లాలో 170 కేంద్రాలలో పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షలకు మొత్తం 25,928 మంది హాజరు కానున్నట్లు తెలిపారు.సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్స్ ద్వారా పర్యవేక్షిస్తున్నామన్నారు. పరీక్షా కేంద్రాలలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. పదో తరగతి పరీక్షల నిర్వహణకు తీసుకుంటున్న చర్యల గురించి డిఇఒ ప్రజాశక్తి ముఖాముఖిలో వివరించారు. అవన్నీ జిల్లా విద్యా శాఖాధికారి మాటలల్లోనే...



కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలో పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాం. ఒంగోలు, మార్కాపురం డివిజన్లలోని అధికారులకు పరీక్షల నిర్వహణపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాం. విద్యార్థులు నేలపై కూర్చొని పరీక్ష రాయకుండా ఫర్నీచర్, తాగునీరు, మరుగుదొడ్ల వసతి కల్పించాం.

పరీక్షలకు 25,928 విద్యార్థులు

జిల్లాలో పదో తరగతి పరీక్షలను 25,928 మంది విద్యార్థులు రాయనున్నారు. వీరిలో రెగ్యులర్ విద్యార్థులు 24449 ఉన్నారు. అందులో బాలురు 14,800 మంది, బాలికలు 14649 మంది ఉన్నారు. ప్రైవేట్ విద్యార్థులు 1479 మంది పరీక్షలకు హాజరు కానున్నారు. వీరిలో బాలురు 798, బాలికలు 681 మంది ఉన్నారు. పరీక్షల నిర్వహణకు 170 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశాం. ఎ సెంటర్లు 68, బి సెంటర్లు 65, సి సెంటర్లు 37 ఉన్నాయి.

ముఖాముఖి

విధులలో 1903 మంది అధికాలు

పదో తరగతి పరీక్షలలో 1903 మంది అధికారులు విధులు నిర్వర్తించనున్నారు. చీఫ్ సూపరింటెండెంట్లు 170, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్స్ 170, సి సెంటర్ కస్టోడియన్స్ 23, ఇన్విజిలేటర్లు 1,540 మందిని నియమించారు. ఇద్దరు ప్రత్యేక తనిఖీ అధికారులు, జిల్లా స్థాయి తనిఖీ అధికారులు 9 మంది, సిట్టింగ్ స్క్వాడ్స్ (రెవెన్యూ) 25, మరో 25 మందిని (విద్యా శాఖ) నియమించారు. పరీక్షా కేంద్రాల వద్ద -144 సెక్షన్ అమలు చేస్తున్నారు. వేసవి సీజన్ కావటంతో పరీక్షా కేంద్రాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచారు. పరీక్షా కేంద్రాలు ఉన్న ప్రాంతాలలో జెరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ పాయింట్లు మూసివేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు చేరుకునేందుకు వీలుగా తాత్కాలికంగా ఆర్‌టిసి బస్సులు ఏర్పాటు చేశారు.

మొబైల్ ఫోన్లకు అనుమతి లేదు..

పరీక్షల విధులలో ఉన్న సిబ్బంది వద్ద సెల్‌ఫోన్ లేకుండా పరీక్షా కేంద్రాలను నో సెల్‌ఫోన్ జోన్‌గా ప్రభుత్వం ప్రకటించింది. విద్యార్థులు, పరీక్షల విధులలో ఉన్న వారు మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వాచీలు, గాడ్జెట్స్, ఎట్టి పరిస్థితులలో తీసుకురారాదు. విద్యార్థులు ఉదయం 8.30 గంటలకు పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా తల్లిదండ్రులు చూడాలి.

పరీక్షల కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు

పదో తరగతి పరీక్షల నిర్వహణ కోసం జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేశారు.. పరీక్షలకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు ఉన్నా ఏ విధమైన సమాచారం కావాల్సిన జల్లా కాల్ సెంటర్‌ను సంప్రదించవచ్చు. సమాచారం కోసమైనా 7842777239, 7842777439 నెంబర్లను సంప్రదించవచ్చు. అదేవిధంగా అసిస్టెంట్ కమిషనర్ 8125263606, 9701000346 నెంబర్లను సంప్రదిం చవచ్చు. అన్ని శాఖల సమన్వయంతో పదో తరగతి పరీక్షలను నిర్వహించేందుకు చర్యలు చేపట్టాం.